
teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు... తెలుగు దిన పత్రిక

పాఠకులు, శ్రేయోభిలాషులకు వినాయక చవితి శుభాకాంక్షలు. వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని, మా కార్యాలయానికి నేడు సెలవు. ఆదివారం నాటి సంచిక వెలువడదు. పునఃదర్శనం సోమవారం .




ములుగు | సంపుటి : 03 | సంచిక : 133 | ఛీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | శనివారం | 7 సెప్టెంబర్ 2024 | పేజీలు : 08 | వెల ‘5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.

# గణేష్ ఉత్సవాలకు పోలీస్ ఆంక్షలు

## శాంతి భద్రల దృశ్య పోలీసుల సూచనలు

- నేటి మొదలు గణేష్ నవరాత్రి ఉత్సవాలు షురూ
- దేశవ్యాప్తంగా ప్రతిష్టాపన జరగనున్న గణేషుని ప్రతిమలు
- సెప్టెంబర్ 17న జరగనున్న గణేష్ నిమజ్జనం



నేటి మొదలు (శనివారం) దేశంలో లాంభోదరుని నవరాత్రుల ఉత్సవాలు ఘనంగా మొదలు కానున్నాయి. మూల మూలాన.. వాడ వాడన.. ప్రతి రాత్రి భజనలు మారు మొగనున్నాయి. ఐతే గతంలో గణేశుడి మండపాల్లో.. నిమజ్జనంలో జరిగిన కొన్ని సంఘటనల దృశ్యా తెలంగాణ రాష్ట్ర పోలీస్ విభాగం కొన్ని శరతులను.. సూచలను విధించడం, తెలపడం జరిగింది.





## కాళోజీ నారాయణరావు కళాక్షేత్రంకు తుది మెరుగులు

### కళాక్షేత్రం నిర్మాణ పనులపై కాంగ్రెస్ ప్రభుత్వం ఫోకస్

### ఓరుగల్లులోని కాళోజి కళాక్షేత్రం యొక్క ప్రత్యేకతలు ఎన్నో..!

ఓరుగల్లులో ప్రజాకవి కాళోజీ నారాయణరావు కళాక్షేత్రం రెడీ అవుతోంది. హనుమకొండ బస్టాండ్ రోడ్‌హయగ్రీవచారి గ్రౌండ్‌లో ఏండ్ల తరబడి తుప్పుపట్టిన సలాకలు రంగుల్లేని గోడలతో దర్శన మిచ్చిన కళాక్షేత్రం ప్రస్తుతం కలర్‌ఫుల్‌గా కనిపిస్తోంది.

హన్మకొండ, సెప్టెంబర్ 06 (తీన్మార్ న్యూస్):పదేండ్ల కింద కాళోజీ కళాక్షేత్రం నిర్మాణానికి ఆనాటి బీఆర్ఎస్ సర్కార్ శంకుస్థాపన చేసింది. పనులు సాగదీసి పూర్తి చేయకుండానే మధ్యలోనే వదిలేసింది. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే కళాక్షేత్రం నిర్మాణ పనులపై ఫోకస్ చేసింది. దీంతో తుది మెరుగులు దిద్దుకుంటోంది. ఈనెల 9న కాళోజీ



## విధుల్లో నిర్లక్ష్యంగా ఉంటే చర్యలు తప్పవు

### హస్టల్ విద్యార్థులను సొంత పిల్లలుగా భావించాలి

### అధికారులకు మంత్రి సీతక్క సూచనలు

హైదరాబాద్, సెప్టెంబర్ 06 (తీన్మార్ న్యూస్): హస్టల్ లో ఉండే విద్యార్థులను అధికారులు తమ సొంత పిల్లలుగా భావించాలని మహిళ, శిశు సంక్షేమశాఖ మంత్రి సీతక్క సూచించారు. విధుల్లో నిర్లక్ష్యంగా ఉంటే చర్యలు తప్పవని

మిగతా 2 లో



## ప్రాథమిక టీచర్ ఉద్యోగానికి బీఈడీ అర్హత కాదు

విద్యలో డిప్లొమా ఉండటం ఉద్యోగానికి సరైన అర్హత

ఛత్తీస్‌గఢ్ హైకోర్టు తీర్పును సమర్థించిన సుప్రీంకోర్టు

2

# టిపీసీసీ చీఫ్‌గా మహేశ్ కుమార్‌గౌడ్

### ఏఐసీసీ అధికారిక ప్రకటన విడుదల



హైదరాబాద్, సెప్టెంబర్ 06 (తీన్మార్ న్యూస్): తెలంగాణ పీసీసీ చీఫ్ గా మహేశ్ కుమార్ గౌడ్ నియమితులయ్యారు. ఈ మేరకు ఏఐసీసీ అధికారిక ప్రకటన విడుదల చేసింది. తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికలు ముగిసిన నాటి నుంచి కొత్త పీసీసీ చీఫ్ పై చర్చ మొదలైంది. పీసీసీ చీఫ్ గా ఉన్న రేవంత్ రెడ్డి సీఎంగా బాధ్యతలు చేపట్టిన తర్వాత కొత్త వారికి ఛాన్స్ ఇవ్వాలని హైకమాండ్ భావించింది. అయితే ఈలోగా పార్లమెంట్ ఎన్నికలు రావడంతో రేవంత్ ను కొనసాగించింది. పార్లమెంట్

మిగతా 2 లో

## సమాచార కమిషనర్ల నియామకాలకు డిమాండ్

### స.హ చట్టం సంరక్షణ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు రెడ్డి శేఖర్



ములుగు జిల్లా, సెప్టెంబర్ 06 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో సమాచార హక్కు చట్టం సంరక్షణ కమిటీకి ప్రాతినిధ్యం వహిస్తున్న తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రెడ్డి శేఖర్ ప్రత్యేకించి సమాచార హక్కు చట్టం పటిష్టమైన అమలు పట్ల ప్రభుత్వాలు చూపుతున్న నిర్లక్ష్యంపై గళం విప్పారు. నియామక ప్రక్రియను వేగవంతం చేయాలని, వీలైనంత త్వరగా సమాచార కమిషన్ ను పూర్తి స్థాయిలో

మిగతా 2 లో

## ఎర్రవల్లి ఫామ్ హౌస్‌లో కేసీఆర్ దంపతులు ప్రత్యేక పూజలు

### వేద పండితుల సమక్షంలో ‘నవగ్రహ యాగం’



సిద్ధిపేట, సెప్టెంబర్ 06 (తీన్మార్ న్యూస్): తెలంగాణ స్టేట్ మాజీ సీఎం, బీఆర్ఎస్ పార్టీ చీఫ్ కేసీఆర్ రీఎంట్రీకి ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. రైతుల సమస్యలపై గులాబీ బాస్ కేసీఆర్ ప్రజల్లోకి రాబోతున్నారని ఇటీవల వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. అయితే, తర్వలోనే కేసీఆర్ ప్రజల్లోకి రాబోతున్నట్లు పలు సంకేతాలు అందుతున్నాయి. తాజాగా కేసీఆర్ దంపతులు మహాయాగం

మిగతా 2 లో

## వర్షాలతో నష్టపోయిన తెలుగు రాష్ట్రాలకు కేంద్రం ఊరట

### సహాయక చర్యల కింద భారీ ఆర్థిక సహాయం ప్రకటన జారీ

### రెండు రాష్ట్రాలకు కలిపి రూ.3300 కోట్ల ఆర్థిక సాయం


హైదరాబాద్, సెప్టెంబర్ 06 (తీన్మార్ న్యూస్): భారీ వర్షాలు, వరదలతో తీవ్రంగా నష్టపోయిన తెలుగు రాష్ట్రాలకు కేంద్ర ప్రభుత్వం భారీ ఊరటనిచ్చింది. వరద బాధితుల తక్షణ సహాయక చర్యల కింద తెలంగాణ, ఏపీ రాష్ట్రాలకు భారీ

మిగతా 2 లో



## విడుదలైన టీజీ డీఎస్సీ పరీక్షల ఫైనల్ కీ

### వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచినట్లు అధికారుల వెల్లడి



హైదరాబాద్, సెప్టెంబర్ 06 (తీన్మార్ న్యూస్): టీజీ డీఎస్సీ పరీక్షల ఫైనల్ కీ విడుదలైంది. స్కూల్ ఎడ్యుకేషన్ అధికారిక వెబ్‌సైట్‌లో కీలు, రెస్పాన్స్‌షీట్స్‌ను అందుబాటులో ఉంచినట్లు పాఠశాల విద్యాశాఖ అధికారులు తెలిపారు. ప్రాథమిక కీ ఆగస్టు

మిగతా 2 లో

## ప్రభుత్వం ఉద్యోగులకు దసరా కానుక

### రెండింటిని డీఏలను చేయనున్నట్లు సమాచారం

తెలంగాణ బ్యూరో, సెప్టెంబర్ 06 (తీన్మార్ న్యూస్): ఉద్యోగులకు దసరా కానుకను ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధమవుతున్నది. పెండింగ్‌లో ఉన్న నాలుగు డీఏ (కరువు భత్యం) లలో రెండింటిని క్లియర్

మిగతా 2 లో

## విధుల్లో నిర్లక్ష్యంగా ఉంటే చర్యలు తప్పవు

మొదటి పేజీ తరువాయి

హెచ్చరించారు. సచివాలయంలో గిరిజన ఆశ్రమ పాఠశాలు, హాస్టళ్లు, గురుకులాలు, విద్యాబోధన, వసతి, భోజనం తదితర అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సమావేశానికి గిరిజన సంక్షేమశాఖ కార్యదర్శి శరత్, గురుకుల కార్యదర్శి సీతాలక్ష్మీ, ఐటిడిఏ పీవోలు, డిప్యూటీ డైరెక్టర్లు, జిల్లా గిరిజన సంక్షేమశాఖ అధికారులు, వార్డెన్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ విద్యార్థులే తమ ప్రభుత్వానికి తొలి ప్రాధాన్యమని తెలిపారు. వారి సమస్యలు పరిష్కరించేలా అధికారులు కృషి చేయాలని సూచించారు. వర్షాకాలంలో టీచర్లు, వార్డెన్లు పిల్లల ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలని, ఒకవేళ అనారోగ్యం పాలైతే ఇంటికి పంపకుండా మెరుగైన వైద్యం చేయించాలని తెలిపారు. పిల్లలు వాగుల, నదుల వద్దకు వెళ్లకుండా హాస్టల్ పిల్లలను సొంతవారిగా చూసుకోవాలని, హాస్టల్స్ అంటే సొంత ఇంటిలా ఫీల్ అవ్వాలని వెల్లడించారు. వారికి నాణ్యమైన భోజనం అందించాలని, కాచి చల్లార్చిన నీటిని ఇవ్వాలని సూచించారు. అప్పుడే దేవుడు మంచిగా చూస్తాడని వెల్లడించారు. అధికారులు తప్పకుండా మెనూ పాటించాలని, సరుకుల సరఫరా సరిగా లేకపోతే టెండర్లు రద్దు చేస్తామని హెచ్చరించారు. చిన్న చిన్న సమస్యలను బుతద్దంలో చూపే ప్రయత్నాలు జరుగుతున్నాయని, ప్రభుత్వాన్ని టార్గెట్ చేస్తూ ఉద్యోగుల స్థైర్యాన్ని దెబ్బతీసేలా కొందరు వ్యవహరిస్తున్నారని విమర్శించారు. అందుకు అధికారులు జాగ్రత్తగా పనిచేయాలన్నారు. ఎస్టీ సంక్షేమశాఖ సీఎం వద్ద ఉందని, ఎస్టీ విద్యార్థుల పట్ల ప్రత్యేత శ్రద్ధ చూపిస్తున్నారని వెల్లడించారు.

## ప్రాథమిక టీచర్ ఉద్యోగానికి బీఈడీ అర్హత కాదు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 06 (తీన్మార్ న్యూస్): ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయ ఉద్యోగానికి బీఈడీ డిగ్రీ సరైన అర్హత కాదని సుప్రీంకోర్టు పునరుద్ఘాటించింది. ప్రాథమిక విద్యలో డిప్లొమా ఉండటం ఈ ఉద్యోగానికి సరైన అర్హత అని చెప్పింది. ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులుగా బీఈడీ డిగ్రీ హోల్డర్ల నియామకాలను రద్దు చేస్తూ ఛత్తీస్‌గఢ్ హైకోర్టు ఇచ్చిన తీర్పును సమర్థించింది. ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం ఈ ఉద్యోగానికి బీఈడీ హోల్డర్స్ అర్హులని చెప్తూ చేర్చిన నిబంధనను అమలు చేయరాదని స్పష్టం చేసింది. బీఈడీ హోల్డర్స్‌కు ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయ ఉద్యోగాలు ఇవ్వడం చట్టవిరుద్ధమని, ఛత్తీస్‌గఢ్ హైకోర్టు ఈ నియామకాలను రద్దు చేయడం సరైనదేనని వివరించింది.

## టిపీసీసీ చీఫ్ గా మహేశ్ కుమార్ గౌడ్

మొదటి పేజీ తరువాయి

ఎన్నికలు ముగిసిన తర్వాత కొత్త పీసీసీ చీఫ్ కోసం అధిష్టానం కసరత్తు ప్రారంభించింది. సీఎంగా రెడ్డి సామాజిక వర్గానికి చెందిన రేవంత్ ఉండడంతో బీసీలకు ఛాన్స్ పక్కా అన్న ప్రచారం సాగింది. ఈ నేపథ్యంలో ఈ పదవి కోసం సీనియర్ నేత మధుయాష్కీ గౌడ్, మహేశ్ కుమార్ గౌడ్ మధ్య తీవ్రంగా పోటీ పడ్డారు. అయితే రేవంత్ రెడ్డితో పాటు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మాజీ పీసీసీ చీఫ్, మంత్రి ఉత్తమ్ కు సన్నిహితుడైన మహేశ్ కుమార్ గౌడ్ వైపే హైకమాండ్ మొగ్గు చూపింది. గత ఎన్నికల్లో పార్టీ ఆదేశాలతో పోటీ నుంచి తప్పుకుని వేరే వారికి అవకాశం ఇవ్వడం, ప్రస్తుతం వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఉండడం, వివాదరహితుడిగా పేరుండడం ఆయనకు కలిసొచ్చినట్లు తెలుస్తోంది. మరో ఒకటి రెండు రోజుల్లో ఆయన బాధ్యతలు స్వీకరించే అవకాశం ఉంది.

## వర్షాలతో నష్టపోయిన తెలుగు రాష్ట్రాలకు కేంద్రం ఊరట

మొదటి పేజీ తరువాయి

ఆర్థిక సహాయాన్ని ప్రకటించింది. రెండు రాష్ట్రాలకు కలిపి రూ.3300 కోట్ల తక్షణ ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నట్టు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా వెల్లడించారు. భారీ వర్షాలు, వరదల వలన తీవ్రంగా నష్టపోయిన ఏపీలోని విజయవాడ, తెలంగాణలోని ఖమ్మం ప్రాంతాల్లో కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ గత రెండు రోజులుగా పర్యటించి వరద నష్టాన్ని అంచనా వేశారు. ఇక తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి కి, ఏపీ సీఎం చంద్రబాబు నాయుడుకు ప్రధాని నరేంద్ర మోడీ స్వయంగా ఫోన్ చేసి రెండు రాష్ట్రాలను అన్నిరకాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో తక్షణ సహాయక చర్యల నిమిత్తం ఈ మొత్తాన్ని ప్రకటించినట్టు తెలుస్తోంది.

## విడుదలైన టీజీ డీఎస్సీ పరీక్షల ఫైనల్ కీ

మొదటి పేజీ తరువాయి

13వ తేదీన విడుదలైన సంగతి తెలిసిందే. ఆగస్టు 20వ తేదీలోగా అభ్యంతరాలు స్వీకరించారు. ఫైనల్ కీని శుక్రవారం విడుదల చేశారు. డీఎస్సీ పరీక్షలను ఈ ఏడాది జూలై 18 నుంచి ఆగస్టు 5వ తేదీ వరకు కంప్యూటర్ బేస్డ్ విధానంలో నిర్వహించిన సంగతి తెలిసిందే. ఫైనల్ కీ, రెస్పాన్స్ షీట్ల కోసం https://tgdsc.aptonline.in/tgdsc అనే వెబ్‌సైట్ లింక్‌ను క్లిక్ చేయండి.

## ప్రభుత్వం "ఉద్యోగులకు" దసరా కానుక

మొదటి పేజీ తరువాయి

చేయాలనుకుం టోంన్నట్లు సమాచారం. నవంబరు 1న అందుకోబోయే అక్టోబర్ జీతంతోనే ఈ రెండు డీఏల అమౌంట్‌ను కూడా కలిపి ఇవ్వాలనే చర్చలు సెక్రటేరియట్‌లో జరుగుతున్నాయి. ఆర్థిక శాఖ కూడా ఈ మేరకు కసరత్తు చేస్తున్నది. ఒక్కో డీఏకు ఎంత భారం పడుతుందని, రెండింటికి కలిపి అదనంగా ఎంత కేటాయించాల్సి వస్తుందనే లెక్కలు ఆఫీసర్లు వేస్తున్నారు. గత ప్రభుత్వంలో 2022 జూలై నుంచి డీఏ (కరువు భత్యం)లు పెండింగ్‌లో పడ్డాయి. ఐదో డీఏ కూడా రాబోతున్నందున ఇంకెలాంటి ఆలస్యం చేయకుండా ప్రస్తుతం ప్రభుత్వానికి ఉన్న ఆర్థిక వనరుల లభ్యత మేరకు కనీసంగా రెండింటిని విడుదల చేయాలనే దిశగా ఆలోచనలు జరుగుతున్నాయి. సీఎం, డిప్యూటీ సీఎం చర్చించుకుని నిర్ణయం తీసుకోనున్నారని తెలుస్తోంది. సీఎం, డిప్యూటీ సీఎంలను వేర్వేరు సందర్భాల్లో కలిసిన ఉద్యోగ సంఘాల ప్రతినిధులు వారు ఎదుర్కొంటున్న పలు సమస్యలను రాతపూర్వకంగా తెలియజేయడమే కాకుండా నాలుగు పెండింగ్ డీఏల గురించి కూడా ప్రస్తావించారు. గత ప్రభుత్వంలో ఉద్యోగులకు నెల జీతం ఎప్పుడొస్తుందో తెలియని అయోమయ పరిస్థితులను మానవతా దృక్పథంతో అర్థం చేసుకున్న రాష్ట్ర సర్కారు మార్చి నెల నుంచి క్రమం తప్పకుండా పేమెంట్ చేయాలని నిర్ణయం తీసుకుని అమలు చేస్తున్నది. రిటైర్డ్ ఉద్యోగుల పెన్షన్ కూడా ప్రతి నెలా ఫస్ట్ తారీఖునే జమ అవుతున్నది. ఉద్యోగుల పట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధిని ఈ నిర్ణయం ప్రూవ్ చేయడమే కాకుండా ఎంప్లాయి ఫ్రెండ్లీ ప్రభుత్వం ఉన్నదనే మెసేజ్‌ను పంపింది. దీనికి కొనసాగింపుగా ఉద్యోగులు దీర్ఘకాలంగా ఎదురుచూస్తున్న రెండు డీఏలను (జూలై–డిసెంబరు 2022, జనవరి–జూన్ 2023) విడుదల చేయాలనుకుంటున్నది.

**ప్రభుత్వంపై రూ.300 కోట్ల భారం**

రాష్ట్రంలోని లక్షలాది కుటుంబాలు ఉత్సాహంగా జరుపుకునే దసరా పండుగ కానుకగా ఈ ప్రకటన చేయాలని భావిస్తున్నది. జూలై–డిసెంబరు 2022, జనవరి–జూన్ 2023 డీఏలను 3.64 % చొప్పున గత ప్రభుత్వం ప్రకటించింది. కానీ అమలు చేయకుండా పెండింగ్‌లో పెట్టడంతో ఇప్పుడు వాటికి మోక్షం కలిగించాలనుకుంటున్నది. బీఆర్ఎస్ సర్కారులో డీఏలకు నోచుకోలేకపోయిన ఉద్యోగులు కనీసం ఇప్పుడైనా సాకారమవుతుందేమోననే ఆశతో ఉన్నారు. ఇదే విషయాన్ని ఇటీవలే క్రితం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను కలిసిన సందర్భంగా తెలంగాణ ఉద్యోగుల జేఏసీ ప్రతినిధులు ప్రస్తావించారు. ఎంప్లాయి ఫ్రెండ్లీ ప్రభుత్వంగా వ్యవహరిస్తున్నందున సమస్యల పరిష్కారంపై దృష్టి సారిస్తామని, తప్పకుండా సానుకూలంగానే నిర్ణయం తీసుకుంటామని క్లారిటీ ఇచ్చారు. రెండు డీఏలను క్లియర్ చేస్తే ప్రభుత్వానికి అదనంగా రూ.300 కోట్ల చొప్పున భారం పడనున్నట్టు ఆర్థిక శాఖ ఆఫీసర్ల ప్రాథమిక అంచనా.

# గణేష్ ఉత్సవాలకు పోలీస్ ఆంక్షలు




హైదరాబాద్, సెప్టెంబర్ 06 (తీన్మార్ న్యూస్): నేటి మొదలు గణేష్ నవరాత్రి ఉత్సవాలు షురూ కానున్నాయి. దేశవ్యాప్తంగా శనివారం గణేషుని ప్రతిష్టాపన జరగనుంది. తొమ్మిది రోజులపాటు గణేషుని భక్తిశ్రద్ధలతో పూజిస్తారు. సెప్టెంబర్ 17న గణేష్ నిమజ్జనం జరగనుంది. ఈ క్రమంలో తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా, ముఖ్యంగా గణేషులకు ఫేమస్ అయిన హైదరాబాద్ మహానగర వాసులు కూడా గణపతి పండగకు అన్ని ఏర్పాటు చేసుకుంటున్నారు. అయితే గణేష్ ఉత్సవాల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటలను జరగకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు. ఈ క్రమంలో భక్తులకు గణేష్ మండపాల ఎలాంటి వాతావరణ ఉండాలి, ఎలా మెసలు కోవాలి అనే దానిపై కొన్ని సూచనలు చేశారు. గణేష్ చతర్థి సమీపిస్తున్న క్రమంలో వేడుకలను ఎలాంటి ఆటంకం లేకుండా ప్రశాంతం నిర్వహించుకునేందుకు హైదరాబాద్ పోలీసులు కొన్ని మార్గదర్శకాలను విడుదల చేశారు.

**హైదరాబాద్ పోలీసుల మార్గదర్శకాలు**

లాటరీలు, మద్యం సేవించడం, మండపాల్లో రాజకీయ, రెచ్చగొట్టే ప్రసంగాలపై పరిమితులను విధించారు. అదేవిధంగా రాత్రి 10 గంటల తర్వాత బిగ్గరగా వినిపించే సంగీతం, లౌడ్ స్పీకర్లను ఉపయోగించకూడదని హెచ్చరించారు. గణేష్ విగ్రహ ప్రతిష్టాపన కోసం ఎలాంటి శాశ్వత నిర్మాణాలు చేపట్టవద్దని నిర్వాహకులను ఆదేశించారు. విగ్రహాలను రోడ్లు లేదా పేవ్ మెంట్లపై ఉంచకూడదు. గణేష్ మండపలాలను పగడ్బందీగా టార్పాలిన్ తో కప్పబడిన పైకప్పులు, సురక్షితమైన విద్యుత్ కనెక్షన్లతో తాత్కాలిక మండపాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. భద్రతకోసం సీసీటీవీ కెమెరాల పర్యవేక్షణ తప్పనిసరి అని చెప్పారు. హుస్సేన్ సాగర్ లో ప్లాస్టర్ ఆఫ్ ప్యారీస్ తో తయారు చేసిన విగ్రహాలను నిమజ్జనం చేయొద్దని చెప్పారు. పర్యావరణ నష్టాన్ని నివారించేందుకు నిర్దేషించిన చెరువుల్లో మాత్రమే విగ్రహ నిమజ్జనాలు చేయాలని సూచించారు. వాలంటీర్లు అన్ని సమయాల్లో పండళ్లవద్ద ఉండాలి.. జూదం, మద్యపానం వంటి చట్టవిరుద్ధమైన పనులు చేయకూడదని పోలీసులు హెచ్చరించారు.

## కాళోజీ నారాయణరావు కళాక్షేత్రంకు తుది మెరుగులు

మొదటి పేజీ తరువాయి

జయంతి సందర్భంగా కళాక్షేత్రాన్ని సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించనున్నారు.

**ఏడాదిలో నిర్మిస్తామని పదేండ్లు సాగదీత**

2014 సెప్టెంబర్9న కాళోజీ జయంతి సందర్భంగా అప్పటి సీఎం కేసీఆర్‌కళాక్షేత్రానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా రూ.50 కోట్లతో ఏడాదిలో కళాక్షేత్రం పనులు పూర్తి చేస్తామని, తానే స్వయంగా వచ్చి ప్రారంభిస్తానని చెప్పారు. తీరా నిర్మాణం మొదలుపెట్టగా మూడు నెలలు నడుస్తూ ఆరు నెలలు ఆగుతూ సాగాయి. 2023 వరకు కూడా పూర్తి చేయలేదు. కాంట్రాక్టర్లకు డబ్బులు చెల్లించకపోవడంతో పనులు నిలిపేశారు. మరోవైపు నిర్మాణంలోని భవనం పిల్లర్లు కుంగాయి. ఎన్ఐటీ సివిల్ ఇంజినీర్ల టీమ్ పరిశీలించి వర్క్‌క్వాలిటీ లేవని రిపోర్ట్ ఇచ్చింది. కళాక్షేత్రానికి ప్రధానంగా నిలిచే నాలుగు పిల్లర్లకు రెట్రో ఫిట్టింగ్‌చేయాలని సూచించింది. అయినా పనులు కంప్లీట్ కాలేదు. ప్రస్తుత ప్రభుత్వం వచ్చిన వెంటనే సీఎం రేవంత్‌రెడ్డి సీరియస్‌గా తీసుకున్నారు. సెప్టెంబర్9 నాటికి పనులు పూర్తి చేయాలని డెడ్‌లైన్‌పెట్టారు. పెండింగ్‌లో ఉన్న రూ.40 కోట్లనురాష్ట్ర జిల్లా ఇన్ చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి విడుదల చేయించారు. దీంతో మొత్తం వ్యయం రూ.90 కోట్లకు చేరింది. ఈనెల 9న కాళోజీ జయంతి సందర్భంగా కళాక్షేత్రాన్ని ప్రారంభించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ముహూర్తం ఫిక్స్‌చేసింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రారంభించనుండగా ఏర్పాట్లలో అధికారులు బిజీగా ఉన్నారు.



**రాజ్‌మహల్ తరహాలో నిర్మాణం**

రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లోని రవీంద్రభారతికి ధీటుగా ఓరుగల్లులో జైపూర్ సిటీలోని రాజ్‌మహల్‌తరహాలో నిర్మించిన కళాక్షేత్రం ఆకట్టుకుంటోంది. కళాక్షేత్రంలో నిర్వహించే కార్యక్రమాలను చూసేందుకు రెండు అంతస్తుల్లో సీటింగ్ కెపాసిటీ కల్పించారు. ప్రధాన స్టేజీకి ముందు మొదటి అంతస్తులో 22 వరుసలు, రెండో అంతస్తులో మరో 7 వంసల కుర్చీల్లో కూర్చుంటే స్పష్టంగా కనిపించేలా తీర్చిదిద్దారు. 60 ఫీట్ల వెడల్పు, 40 ఫీట్ల పొడవుతో 2,400 చదరపు అడుగులతో భారీ స్టేజీకి ఉడెన్ ఫ్లోరింగ్‌నిర్మించారు. అడ్వాన్స్ లైటింగ్, సెంట్రల్ ఏసీ కల్పించారు. ఒక్కో ఫ్లోర్‌లో గ్రానైట్, మార్బుల్స్‌వాడటంతో విద్యుద్దీపాల కాంతుల్లో వెలిగిపోతోంది. దీని ముందే 10 అడుగుల కాళోజీ విగ్రహం ఏర్పాటు చేశారు. కళాక్షేత్రానికి ముందు తామరపూల ఆకారంలో వాటర్ ఫౌంటెన్లు, గార్డెన్‌తో తీర్చిద్దారు. హనుమకొండ బస్టాండ్‌మెయిన్‌రోడ్‌వైపు ఎంట్రీ, ఎగ్జిట్‌తో 2 మెయిన్‌గేట్లు పెట్టారు. ఎడమవైపు శ్రీనివాస్‌నగర్ సైడ్ మరో ఎమర్జెన్సీ గేటు ఏర్పాటు చేశారు.

**కళాక్షేత్రం ప్రత్యేకతలు**

నాలుగున్నర ఎకరాల్లో 4 అంతస్తుల్లో భవనం.
రెండు అంతస్తుల్లో 1,160 మందికి సీటింగ్ కెపాసిటీ.
2,990 చదరపు మీటర్ల వైశాల్యంలో ఆడిటోరియం.
2,400 అడుగుల భారీ స్టేజీ.. డిజిటల్ సౌండ్ సిస్టమ్.
భవనం ముందు కాళోజీ విగ్రహం.. చుట్టూ వాటర్ ఫౌంటెన్లు.
3 మెయిన్ గేట్లు 100 కార్లు పట్టేలా పార్కింగ్ సౌకర్యం.

## సమాచార కమిషనర్ల నియామకాలకు డిమాండ్



మొదటి పేజీ తరువాయి

పనిచేసేలా చూడాలని రెడ్డి శేఖర్ ప్రభుత్వాన్ని కోరారు. ఈ నియామక ప్రక్రియ పూర్తి చేయడం ద్వారా ప్రభుత్వం తమ నిబద్ధతను ప్రజల హక్కులను కాపాడడంలో చూపించవచ్చని, ప్రజల విశ్వాసాన్ని పొందవచ్చని రెడ్డి శేఖర్ అన్నారు.

**ఆలస్యమవుతున్న ప్రతిస్పందనలు (సమాచారం)**

రాష్ట్రంలో ఒక్క సమాచార కమిషనర్ కూడా లేకుపోవడంతో RTI అభ్యర్థనల బ్యాక్‌లాగ్ పెరుగుతున్నది. ఇది పౌరులకు సమాచారం అందించడంలో గణనీయమైన జాప్యానికి దారి తీస్తున్నది.

**తగ్గిన జవాబుదారీతనం**

RTI చట్టం ప్రభుత్వంలో పారదర్శకత మరియు జవాబుదారీతనాన్ని ప్రోత్సహించడానికి రూపొందించబడింది. కమీషనర్ల లేక ఈ లక్ష్యాలపై దెబ్బతీస్తుంది. ఎందుకంటే సమ్మతిని పర్యవేక్షించడానికి మరియు అమలు చేయడానికి కమిషనర్లు అందుబాటులో లేరు.

**పెరిగిన నాన్-కాంప్లైన్స్**

కమీషనర్‌లతో లేకపోవడంతో పిర్యాదులు, అప్పీళ్ళ పై పర్యవేక్షణ మరియు నిబంధనలకు అనుగుణంగా జరిమానాల అమలు లేదు. ఇది చట్టం ప్రకారం RTI అభ్యర్థనలకు ప్రభుత్వ అధికారులు ప్రతిస్పందించని మరిన్ని సందర్భాలకు దారి తీస్తున్నది.

**పబ్లిక్ ఫ్రస్ట్రేషన్**

పౌరులు తమ అభ్యర్థనలను సమాచార అధికారులు సకాలంలో మరియు సమర్థవంతంగా నిర్వహించకపోవడంతో RTI ప్రక్రియతో విసుగు చెందుతున్నారు. ఇది ప్రభుత్వంపై నమ్మకాన్ని మరియు RTI చట్టం యొక్క ప్రభావాన్ని దెబ్బతీస్తున్నది.

**చట్టపరమైన సవాళ్లు**

RTI చట్టం యొక్క ప్రభావవంతమైన పనితీరు కోసం కమీషనర్‌ల పూర్తి పూరకాన్ని కలిగి ఉండటం యొక్క ప్రాముఖ్యతను భారత సుప్రీంకోర్టు నొక్కి చెప్పింది. అవసరమైన కమిషనర్లను నియమించడంలో రాష్ట్రం విఫలమైతే చట్టపరమైన సవాళ్లు తలెత్తవచ్చు.

## లంచం అడిగితే ఫిర్యాదు చేయండి

### దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ ప్రకటన జారీ

హైదరాబాద్, సెప్టెంబర్ 06 (తీన్మార్ న్యూస్): తమ సంస్థలో ఎవరైనా లంచం అడిగితే ఫిర్యాదు చేయాలని దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ ఓ ప్రకటన జారీ చేసింది. ఇకపై తమ సిబ్బంది గాని, అధికారులు గాని ఏ పని కోసం అయినా గాని లంచం అడిగితే తనకు డైరెక్ట్ గా ఫిర్యాదు చేయండి అని టీజీఎస్పీడీసీఎల్ సంస్థ సీఎండీ ముషారఫ్ ఫారూఖి తెలిపారు. కాగా అవినీతి ఫిర్యాదుల కోసం ప్రత్యేక ఫోన్ నంబర్లు కేటాయించారు ఫారూఖి. లంచం అడిగినా, సరిగా స్పందించకపోయినా 040-23454884 లేదా 7680901912 నంబర్లకు కాల్ చేసి ఫిర్యాదు చేయమని పేర్కొన్నారు. వర్షాకాలం భారీ వర్షాలకు, గాలులకు విద్యుత్ వైర్లు తెగిపోవడం, విద్యుత్ పోల్స్ పడిపోవడం వంటి ఇతరత్రా సమస్యలను పరిష్కరించాలని అడిగిన ప్రజల వద్ద కొంతమంది సిబ్బంది, అధికారులు డబ్బులు వసూలు చేస్తున్నట్టు విద్యుత్ పంపిణీ సంస్థ దృష్టికి రావడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది. కాగా ప్రజల వద్ద డబ్బులు వసూలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, అవసరమైతే ఉద్యోగం నుండి సస్పెండ్ చేస్తామని వార్నింగ్ ఇచ్చారు ఆ సంస్థ సీఎండీ.

## ఎర్రవల్లి ఫామ్ హౌస్‌లో కేసీఆర్ దంపతులు ప్రత్యేక పూజలు

మొదటి పేజీ తరువాయి

చేస్తున్న ఫోటోలు నెట్టింట చక్కర్లు కొడుతున్నాయి. సిద్దిపేట జిల్లా గజ్వేల్ ఎర్రవల్లి ఫామ్ హౌస్‌లో కేసీఆర్ దంపతులు ప్రత్యేక పూజలు చేస్తున్నారు. వేద పండితుల సమక్షంలో కేసీఆర్ దంపతులు 'నవగ్రహ యాగం' చేస్తున్నారు. మాజీ సీఎం కేసీఆర్ దైవ భక్తి గురించి అందరికీ తెలిసిన విషయమే. దాదాపు ఆయన ప్రతి ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. ప్రత్యేక పూజలు, యాగాలు చేస్తుంటారు. గతంలో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని 2015లో కేసీఆర్ చండీయాగం చేశారు. 2018లో ఎన్నికలకు వెళ్లే ముందు తనకు చెందిన ఎర్రవెల్లి ఫామ్‌హౌస్‌లో రాజశ్యామల యాగం చేశారు. అలాగే మొన్నటి అసెంబ్లీ ఎన్నికలకు ముందు నవంబర్ 1 నుంచి మూడు రోజులపాటు రాజశ్యామల యాగం అని చేశారు. అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల్లో పరాజయం, కీలక నేతలు పార్టీ మారడం వల్ల బీఆర్ఎస్ పార్టీ గడ్డు పరిస్థితి ఎదుర్కొంటుంది. దీంతో ప్రతికూల రాజకీయ వాతావరణం, పలు ఇబ్బందుల కారణంగా వేద పండితుల సూచన మేరకు కేసీఆర్ యాగం నిర్వహిస్తున్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. మరోవైపు ఢిల్లీ లిక్కర్ స్కామ్ ఆరోపణలతో ఐదు నెలల పాటు తీహార్ జైల్లో ఉన్న ఎమ్మెల్సీ కవిత ఇటీవల సుప్రీం కోర్టు బెయిల్‌పై విడుదల అయిన విషయం తెలిసిందే. అయితే, అప్పటి నుంచి కేసీఆర్ వద్ద కవిత ఉంటున్నట్లు పార్టీ వర్గాల్లో టాక్ నడుస్తోంది. ఎమ్మెల్సీ కవిత భవిష్యత్, శ్రేయస్సు కోసం వేద పండితుల సూచన మేరకు తాజాగా యాగం చేస్తున్నట్లు పొలిటికల్ సర్కిల్లో టాక్ నడుస్తోంది. కేసీఆర్ దంపతులు చేపట్టిన 'నవగ్రహ యాగం' యాగంలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత కూడా పాల్గొన్నట్లు సమాచారం. నవగ్రహ యాగం తర్వాత కేసీఆర్ రంగంలోకి దిగుతున్నట్లు సమాచారం అందుతోంది. ఇటీవల తెలంగాణలో భారీ వర్షాల వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవడం, రాష్ట్రంలో రైతుల సమస్యలు, రాష్ట్ర ప్రజల స్థితిగతుల విషయంలో కాంగ్రెస్ సర్కార్ విఫలం అయిందని కేసీఆర్ గుర్తించారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. అందుకే రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని ప్రజల సమక్షంలో నిలదీసేందుకు కేసీఆర్ బయటకు వస్తున్నారట. వినాయక చవితి తర్వాత కేసీఆర్ బస్సు యాత్రలు ఊరూరా చేయనున్నారని ప్రచారం జరుగుతోంది. వినాయక చవితి రోజున ఈ యాత్రకు సంబంధించిన షెడ్యూల్ కూడా రిలీజ్ చేయబోతుందని గులాబీ పార్టీలో గుసగుసలు వినిపిస్తున్నాయి.

## ఈ నెల 8న రాష్ట్రానికి 16వ ఆర్థిక సంఘం చైర్మన్, సభ్యుల పర్యటన




తెలంగాణ బ్యూరో, సెప్టెంబర్ 06 (తీన్మార్ న్యూస్): ఈ నెల 8వ తేదీన రాష్ట్రానికి 16వ ఆర్థిక సంఘం చైర్మన్ అరవింద్‌పనగారియా, ఇతర సభ్యులు రానున్నారు. ఈ నెల 9,10 తేదీల్లో రాష్ట్రంలో పర్యటించనున్నారు. సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు, మంత్రులు, ఉన్నతాధికారులు ఆర్థిక సంఘంతో సమావేశం కానున్నారు. ఈ సందర్భంగా అర్బన్, రూరల్ స్థానిక సంస్థలకు ఇవ్వాల్సిన గ్రాంటులను పెంచాలని కోరనున్నారు.ఆరోగ్య శాఖకు పీహెచ్ సీలకు ఇచ్చే గ్రాంట్లు పెంచాలని అడగనున్నారు. కేంద్ర పన్నుల్లో రాష్ట్రాల వాటా కూడా పెంచమని కోరుతూ ప్రతిపాదనలు ఇవ్వనున్నారు.

తీన్మార్
తెలుగు దినపత్రిక

# విపత్తులు నేర్పిన పాఠాలు ఏంటీ

ప్రభుత్వాలు వస్తుంటాయి పోతుంటాయి. కానీ, దశాబ్దాలుగా ఆయా శాఖల్లో ఉండే అధికారులు పరిస్థితులను అంచనా వేయలేరా..? సంబంధిత శాఖల ఉన్నతాధికారులకో.. లేదా మంత్రులకో ముందుగానే ప్రమాద హెచ్చరికలపై సమాచారం ఇవ్వాలి కదా..? సరే, వరద విషయంలో వైఫల్యం స్పష్టంగానే ఉందీ.. పోనీ, సహాయక చర్యల్లో అయినా బాధితులకు అందుబాటులో ఉన్నారా అంటే.. ఇక్కడ కూడా అధికారుల అలసత్వం కనిపిస్తుందని బాధితులు వాపోతున్నారు. ఇంతకీ, ఈ విపత్తు నుండి నేర్చుకోవాల్సిన పాఠాలేంటి..?వరదల విలయానికి రెండు తెలుగు రాష్ట్రాలూ అల్లాడాయి. పీకల్లోతు నీళ్లు.. ఎటూ వెళ్లలేని పరిస్థితి. కుండపోత వర్షంలో కుటుంబాలను కాపాడుకోలేని దుస్థితి. నదీ ప్రవాహంలో నివాసాలు ఏర్పాటు చేసుకున్నారా అన్నట్లు.. ఎటు చూసిన నీటి ప్రవాహం. ఇది ఊహించని పరిణామమే కావచ్చు.. కానీ అంచనా వేయలేని పరిస్థితి కాదన్నది అందరు చెబుతున్న మాట. రెండు రాష్ట్రాల్లోనూ ఆయా శాఖలు, విభాగాలు ఉన్నాయి. వాతావరణ శాఖ నిరంతరం పరిస్థితిని అంచనా వేస్తూ నివేదికలు తయారు చేస్తుంది. వర్షం ఎప్పుడొస్తుందీ..? ఎంత మేరకు వర్షం పడుతుంది..? ఎక్కడెక్కడ జాగ్రత్తలు పాటించాలి..? అనే అంశాలు క్లియర్‌గా ఉంటాయి. అలాగే, నదుల ప్రవాహం, నీటి పరిమాణం, దారి మళ్లింపులు, చెరువులు పరిస్థితులు వంటి విషయాలను పర్యవేక్షించడానికి పలు శాఖలు వాటి అధికారులు ఉంటారు. ముఖ్యంగా వర్షాకాలం వస్తుందంటే సంబంధిత శాఖలు మరింత అప్రమత్తంగా ఉండాలి. మరి ఏం జరిగింది.. ? వీళ్లంతా ఏమై పోయారు..? వాతావరణ శాఖ నివేదికలు తప్పయ్యాయా..? నిపుణులు అంచనా వేయలేదా..? అధికారులు నిర్లక్ష్యం వహించారా..? తప్పు ఎక్కడ జరిగింది..?భారీ వర్షాలు వరదల కారణంగా ఆంధ్రప్రదేశ్‌లో దాదాపు 4.5 లక్షల మంది ప్రభావితమయ్యారు. 166 సహాయ శిబిరాలు ఏర్పాటు చేసి.. 30 వేల మందికి పైగా బాధితులను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. అయితే, ఇలాంటి పరిస్థితుల మధ్య కూడా బాధితులకు సహాయం సరిగ్గా అందట్లేదనే ఆరోపణలు వస్తున్నాయి. వర్షం తగ్గినప్పటికీ వరద కష్టాలు మాత్రం ప్రజల్ని ఇంకా వదిలిపెట్టలేదు. రెండు రోజులు నరకయాతన చూసిన ప్రజలు ఇప్పటికీ తాగడానికి నీళ్లు, తినడానికి ఆహారం కోసం తీవ్రమైన కష్టాలు పడుతున్నారు. కనీసం, సురక్షిత ప్రాంతాలకు వెళ్లడానికి కూడా సహాయక చర్యలు సరిగ్గా అందట్లేదని వాపోతున్నారు. ఈ పరిస్థితిపై ఏపీ సీఎం చంద్రబాబు అధికారుల్ని హెచ్చరించారు. గత ప్రభుత్వంలో మాదిరిగా ఉంటామంటే కుదరదని వార్నింగ్ ఇచ్చారు. మొద్దు నిద్ర వీడాలన్నారు. అధికారుల పనితీరు ప్రభుత్వానికి మంచి పేరు తెచ్చేలా ఉండాలన్నారు. పరిస్థితిని అంచనా వేయలేకపోయారు సరే.. కనీసం, సహాయక చర్యల్లో అయినా నిబద్ధతను చూపించమని అధికారుల తీరుపై అసహనం వ్యక్తం చేశారు. బుడమేరు ముంపు ప్రాంతాల్లో డ్యూటీలో ఉన్న అధికారుల తీరును ఎప్పటికప్పుడు మంత్రులు పర్యవేక్షించాలని కోరారు. కాగా.. కొంత మంది అధికారులు కావాలనే సహాయక చర్యలకు ఆటంకం కల్పిస్తున్నారని సీఎంకు ఫిర్యాదులు వెళ్లే పరిస్థితికి అధికారులు చేరుకున్నారు. అయితే, ఎవరు డ్యూటీలో ఉండగా సహాయక చర్యల్లో జాప్యం జరుగుతుందో వారిపై సీఎం చంద్రబాబు నివేదిక కోరినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో జక్కంపూడిలో ఒక అధికారిని సస్పెండ్ చేయగా.. మంత్రుల్ని సైతం ఉపేక్షించేది లేదంటూ సీఎం చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారుప్రతి అధికారీ సహాయక చర్యల్లో పాల్గొనాలని చంద్రబాబు ఆదేశించారు. మానవతా దృక్పథంతో అధికారులు స్పందించాలి అన్నారు. మన కుటుంబసభ్యులే వరదల్లో చిక్కుకుంటే ఎలా రియాక్ట్ అవుతామో అలాగే స్పందించాలన్నారు. చనిపోయిన వారి బాడీలను తీయకపోతే.. రేపు మనం చనిపోయినప్పుడు ఎవరు తీస్తారంటూ ప్రశ్నించారు. ఇది తీవ్రమైన సమస్య అని, ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో అధికారులే కాదు, మానవత్వంతో ప్రతి ఒక్కరూ స్పందించాలని అన్నారు. ప్రజల పరిస్థితులను అర్థం చేసుకుంటూ అధికారులు నడుచుకోవాలని సూచించారు. అయితే, ఈ కథ ఇంతటితో ముగిసిందని అనుకోలేని పరిస్థితి. ఎందుకంటే, తెలంగాణ రాష్ట్రానికి మరో భారీ ప్రమాదం పొంచి ఉందని తెలుస్తోంది. సెప్టెంబర్ 5న బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడనుందని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. దీని ప్రభావం రెండు తెలుగు రాష్ట్రాల పైన ఎక్కువగా ఉంటుందని చెబుతున్నారు. ఉత్తర అండమాన్ సమీపంలో ఏర్పడనున్న ఈ అల్పపీడనం క్రమంగా తుఫాన్‌గా మారే అవకాశం ఉందని ఈ తుఫాను ఉత్తరాంధ్ర దక్షిణ ఒడిస్సా తీరం దాటుతుందని వాతావరణ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. ఇప్పటికే ఒక వాయుగుండం సృష్టించిన విలయం మరవకముందే మరో తుఫాను గండం ముంచుకొస్తున్న క్రమంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. అయితే, ప్రజలు అప్రమత్తంగా ఉండే మాట అటుంచితే? తాజా వరదలతో పాఠాలు నేర్చుకోవాల్సింది అధికారులేనని ప్రజలు అంటున్నారు. భవిష్యత్తులో ఇంకెప్పుడూ ఇలాంటి పరిస్థితులు తలెత్తకుండా చూడాల్సిన బాధ్యత ముఖ్యంగా అధికారులపైనే ఉంది. ప్రభుత్వం ఆదేశాలిచ్చేది ఆయా శాఖల అధికారులు ఇచ్చే నివేదికలను బట్టే కాబట్టి ఇలాంటి పరిస్థితుల్లో అధికారులు ముందే మేల్కొనాల్సిన అవసరం ఉంది. వాతరవణ శాఖ హెచ్చరికలను పరిగణలోకి తీసుకుంటూ ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలి. రహదారులు పరిరక్షణ, రవాణా సౌకర్యాలు, చెరువుల పర్యవేక్షణ, నదీ ప్రవాహాల అంచనాల విషయంలో ఎలాంటి అలసత్వం వహించినా అది మరింత నష్టానికి దారితీసే పరిస్థితి ఉంటుందని అర్థం చేసుకోవాలి. గత అనుభావాల సమాచారం ఇప్పుడు లేదని చెప్పుకోడానికి అవకాశం ఉన్నా? ఇప్పటి అనుభావాల ప్రభావం ఎలాంటిదో చెప్పే సమాచారం పుష్కలంగా ఉంది. కనీసం, దీన్ని పరిగణలోకి తీసుకొని, రాబోయే రోజుల్లో ఇలాంటి విపత్తును తట్టుకునే ఏర్పాట్లు చేయాలి. దీనికి, ప్రతి అధికారీ నిబద్ధతతో పనిచేయాలి.

# పెండింగ్ పనులను వెంటనే చేపట్టి పూర్తి చేయాలని డిమాండ్

**♦ సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాజీ మంత్రి**



వనపర్తి నియోజకవర్గం, సెప్టెంబర్ 06 (తీన్మార్ న్యూస్): పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతలను పడావు పెడతారా..

తొమ్మిది నెలలుగా నిలిచిపోయిన పనులు పాలమూరు బిడ్డనని చెప్పుకునే రేవంత్ సీఎంగా ఉన్నా 9 నెలలలో ఒక్కసారి కూడా ఇటువైపు కన్నెత్తి చూడలేదు. సాగునీటి శాఖా మంత్రి ఒక్కసారి కూడా సమీక్ష చేయలేదు. ఈ ఏడాది జూరాలకు భారీ వరద అత్యధికంగా 3.88 లక్షల ఇన్ ఫ్లో 50 రోజులలో 732 టీఎంసీల వరద ఇక్కడ వడిసిపట్టింది 22 టీఎంసీలు మాత్రమే శ్రీశైలం, సాగర్, తర్వాత మిగతావన్నీ సముద్రం పాలు కాంగ్రెస్ ప్రభుత్వంలో కల్వకుర్తి ఎత్తిపోతల కింద నిర్మించాల్సిన రిజర్వాయర్లను ఉద్దేశ పూర్వకంగా పక్కన పెట్టారు. 3.50 లక్షల ఆయకట్టుకు కేవలం 3.90 టీఎంసీల ఎల్లూరు, జొన్నలబొగుడ, గుడిపల్లి రిజర్వాయర్లను మాత్రమే నిర్మించారు. అప్పటికే ఉన్న సింగోటం చెరువును దీనికోసం వినియోగిస్తున్నారు. అప్పట్లోనే రిజర్వాయర్లు నిర్మించి ఉంటే భారీ వరదలు వచ్చిన ఇలాంటి సమయంలో నీళ్లు నింపుకునే అవకాశం ఉండేది. కేసీఆర్ పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల కింద నార్లాపూర్ 8.51, ఏదుల 6.55, వట్టెం 16.74, కరివెన 15.34, ఉదండాపూర్ 16.03 టీఎంసీల సామర్థ్యం గల రిజర్వాయర్లను రికార్డు సమయంలో కోర్టు కేసులు, ఏపీ కుట్రలు, కాంగ్రెస్ కుట్రలను చేధించి నిర్మించారు. ఎన్నికలకు ముందే నార్లాపూర్ లో ఒక పంపును కూడా ప్రారంభించారు. గత 9 నెలలలో కాంగ్రెస్ ప్రభుత్వం చొరవ తీసుకుని మిగిలిపోయిన అరకొర పనులు పూర్తి చేసి ఉంటే ఈ ఏడాది వట్టెం రిజర్వాయర్ వరకు అయినా ఏదుల రిజర్వాయర్ వరకు అయినా నీటిని నిల్వ చేసుకునే అవకాశం ఉండేది. అధికారం దక్కిన వెంటనే పాత టెండర్లు రద్దు చేసి పాలమూరు రంగారెడ్డిని ఉద్దేశ పూర్వకంగా పక్కన పెట్టారు. ప్రభుత్వ పర్యవేక్షణ లేక వట్టెం పంప్ హౌస్ వరదలకు నీట మునిగింది. వరుణుడి దయ వల్ల ఈ ఏడాది భారీ వర్షాలు వచ్చి చెరువులు, కుంటలు నీట మునిగాయి కాంగ్రెస్ నిర్లక్ష్యం మూలంగా కృష్ణాలో నీళ్లున్నా రిజర్వాయర్లను నింపుకునే పరిస్థితి లేద. ప్రభుత్వం పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పెండింగ్ పనులను వెంటనే చేపట్టి పూర్తి చేయాలని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి డిమాండ్ చేశారు.

# వినాయక చవితి సందర్భంగా మండల ప్రజలకు శుభాకాంక్షలు

**♦ టి.రఘు ప్రసాద్ మాజీ ఎంపీపీ పెద్దమందడి**



వనపర్తి నియోజకవర్గం, సెప్టెంబర్ 06 (తీన్మార్ న్యూస్): నేడు గణేష్ పండుగ సందర్భంగా, పెద్దమందడి మండల ప్రజలకు వినాయకుని ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని పెద్దమందడి మాజీ ఎంపీపీ తమ్మల రఘుప్రసాద్ అన్నారు. నేడు ప్రారంభం కానున్న వినాయక చవితి ఉత్సవాలు, 15 తేది వరకు కొనసాగుతున్నదని, వేడుకలను ప్రజలు శాంతియుతంగా జరుపుకోవాలని అన్నారు. గణేష్ నవరాత్రుల దృష్టిలో పెట్టుకుని మండల పరిధిలో ప్రశాంతంగా నిర్వహించుకోవాలని అందుకుగాను స్థానిక పోలీసులు అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. గణేష్ మండపాల నిర్వాహకులు తాము ఏర్పాటు చేసే గణేష్ ప్రతిమ ఎత్తు, ఏర్పాటు చేస్తున్న ప్రదేశం, నిమజ్జనం తేదీ మరియు ప్రదేశం మొదలగు సమాచారంతో తెలంగాణ పోలీస్ శాఖ ఆధ్వరంలో నిర్వహిస్తున్న పోలీస్ పోర్టర్ వెబ్ సైటు ద్వారా మండపం పూర్తి వివరాలను నమోదు చేసుకొని రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. దరఖాస్తు చేసుకున్న అనంతరం సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులు ఆన్లైన్ ద్వారా అనుమతులు జారీచేస్థారని తెలిపారు. నిర్వాహకులు ఎవరికీ ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా ఏర్పాటు చేయాలని, మండపం ఏర్పాటు చేసే స్థలం కోసం సంబంధిత శాఖల వారితో అనుమతులు తప్పనిసరి తీసుకోవాలన్నారు. విద్యుత్ శాఖ అనుమతితోనే కనెక్షన్ తీసుకోవాలని, షార్ట్ సర్క్యూట్ జరగకుండా మంచి నాణ్యత గల వైర్ ను ఉపయోగించుకోవాలన్నారు. మండపాలకు వచ్చే గణేష్ భక్తుల సందర్శనలను దృష్టిలో పెట్టుకుని, మండపాల దగ్గర భక్తుల కోసం క్యూ లైన్ ఏర్పాటు చేయడంతో పాటు, వారితో మర్యాదగా ఉండాలని, ఏ చిన్న సమస్యకు తావు లేకుండా నిర్వాహకులు చూసుకోవాలని, ఏదైనా పొరపాటున అగ్నిప్రమాదం సంభవిస్తే, ముందు జాగ్రత్తలో భాగంగా, రెండు బకెట్ల నీళ్లు, ఇసుక కూడా ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. మండపాల వద్ద మద్యం సేవించడం, పేకాట ఆడడం, లక్కీ డ్రా లో నిర్వహించడం పాటలు పాడడం పొడిచే పూర్తిగా నిషేద్ధామనితెలిపారు. విధిగా పాయింట్ బుక్కు ఏర్పాటు చేసుకోవాలని, పోలీసు అధికారులు తనిఖీకి వచ్చినప్పుడు, అందులో రాసీ సంతకం చేస్తారని, ఏదైనా అత్యవసర సమయాల్లో, స్థానిక పోలీస్ స్టేషన్ ఎస్ఐ సెల్ 87126 70623. లేదా కంట్రోల్ రూమ్ నెంబర్ 100 కు సమాచారం అందించాలని పెద్దమందడి మాజీ ఎంపీపీ తమ్మల రఘుప్రసాద్ కోరారు.

# బోలో గణేష్ మహరాజ్‌కీ జై..

- ముస్తాబవుతున్న మండపాలు
- వేడుకలపై పోలీస్ నిఘా
- నేటి నుంచి వినాయకచవితి ఉత్సవాలు



దేవరకద్ర, సెప్టెంబర్ 06(తీన్మార్ న్యూస్): నేటి నుంచి తొమ్మిరోజులపాటు జై బో లో గణేష్ మహరాజ్‌కి జై అంటూ ఊరూవాడా భక్తులు నినదించనున్నారు. లంబోదరుడి పాటలతో వీధులు, కాలనీలు మారుమోగనున్నాయి. వనపర్తి జిల్లా మదనాపురం మండలంలోని వివిధ గ్రామాలలో వినాయక చవితి అనగానే ఫుల్ జోష్. చిన్నా పెద్ద అనే తేడా ఉండదు. గల్లీ గల్లీల్లో మండపాలు ఏర్పాటు చేసి వినాయక విగ్రహాలను ప్రతిష్టించారు. భక్తి శ్రద్ధలతో పూజలు ఉదయం నుంచే మార్కెట్‌లో సందడి వాతావరణం నెలకొంది. పూజకు కావాల్సిన సామాగ్రిని, వినాయక విగ్రహాల కొనుగోలుతో మార్కెట్లు కిటకిటలాడాయి. విభిన్న ఆకారంలో భక్తులకు వినాయకుడు దర్శనమిస్తాడు. ఎంతో భక్తిశ్రద్ధలతో నిర్వహించే గణేశ్ ఉత్సవాలు శనివారం నుంచి వైభవంగా ప్రారంభంకానున్నాయి. ఇప్పటికే గణనాథులు మండపాల వద్దకు చేరుకోగా నేటి సాయంత్రం నుంచి భక్తజన సందోహం మధ్య గణేశుడుపూజలందుకోనున్నారు. పల్లెల్లో వినాయకచవితి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు నిర్వాహకులు ఇప్పటికే అన్ని ఏర్పాట్లు చేసుకున్నారు. తొమ్మిది రోజుల పాటు గణనాథులు పూజలందుకోనున్నారు. మండపా లను నిర్వాహకులు పోటాపోటీగా అలంకరిస్తున్నారు. పెద్దపెద్ద సెట్లు వేసి,విద్యుద్దీపాలంకరణతోపాటు మండపాలను కళ్లు మిరుమిట్లు గొలిపేలా డెకరేషన్ చేస్తున్నారు.

**డెకరేషన్ దుకాణాలు కిటకిట**

మండపాలను ముస్తాబు చేసేందుకు డెకరేషన్ దుకాణాలకు నిర్వాహకులు క్యూ కట్టారు. దుకాణాలకు జనం పోటెత్తారు. జెండాలు, గ్లోబ్‌లు, రిబ్బన్‌లు, కాగితం పూలు, తోరణాలు వంటి డెకరేషన్ వస్తువులు,పూజ సామన్లకు ఎగబడటంతో దుకాణాలు రద్దీగా మారాయి. అదేవిధంగా వినాయకచవితి చివరిరోజు లడ్డూ వేలంపాటలో పోటీపడి లడ్డూ కొనుగోలు చేస్తుంటారు. లడ్డూలకు డిమాండ్ ఉండటంతో స్వీట్ షాపుల్లో లడ్డూలను పెద్దఎత్తున తయారు చేయిస్తున్నారు.

# రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ 4వ బెటాలియన్ హెడ్ కానిస్టేబుల్ మృతి



మామునూర్, సెప్టెంబర్ 06 (తీన్మార్ న్యూస్): నాల్గవ బెటాలియన్ లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వర్తిస్తున్న గుగులోతు బాలోజి (Hc 1447), వయస్సు 52 సంవత్సరాలు 14-08-2024 నాడు ఉదయం విధులకు హాజరవడం కోసం తమ ఇంటి నుంచి బయలుదేరి బెటాలియన్ కు వస్తుండగా బెటాలియన్ మెయిన్ గేట్ వద్ద అతివేగంగా వస్తున్న ఇసుక ట్రాక్టర్ ఢీ కొట్టింది. గమనించిన సిబ్బంది కుటుంబ సభ్యులకు సమాచారం అందించి హుటాహుటిన సికింద్రాబాద్ లోని యశోద హాస్పిటల్ కు తరలించారు. అప్పటినుంచి చికిత్స పొందుతూ గురువారం (05-09-2024) నాడు రాత్రి తుది శ్వాస విడిచారు. విషయం తెలుసుకున్న కమాండెంట్ శ్రీ బి.ప్రకాష్ గారు అంత్యక్రియలకు హాజరై హెడ్ కానిస్టేబుల్ పార్దివ దేహానికి పూలమాల సమర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అలాగే అంత్యక్రియల ఖర్చుల కోసం బెటాలియన్ ఫండ్ నుండి 20000/- (ఇరవై వేల రూపాయలు) కుటుంబ సభ్యులకు అందించారు .డిపార్ట్మెంట్ తరఫున అన్ని విధాలుగా అండగా ఉంటామని వారికి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అధికారులు మరియు సిబ్బంది పెద్దఎత్తున పాల్గొని వారి కుటుంబ సభ్యులకు సంతాపం తెలియజేశారు.

# పర్యావరణ పరిశుభ్రత మన అందరి బాధ్యత



## ఆత్మకూరు మున్సిపాలిటీలో డ్రైడే ఫ్రైడే కార్యక్రమం మున్సిపల్ చైర్ పర్సన్ గాయత్రి రవికుమార్ యాదవ్

ఆత్మకూరు, సెప్టెంబర్ 06 (తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా ఆత్మకూరు మున్సిపాలిటీ కేంద్రంలో వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి ఆదేశాల మేరకు ఆత్మకూరు మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో మున్సిపల్ లోని ఏడో వార్డులోని సాంఘిక సంక్షేమ బాలికల హాస్టల్లో నందు ఫ్రైడే ఫ్రైడే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆత్మకూరు మున్సిపల్ చైర్పర్సన్ గాయత్రి రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ పర్యావరణ పరిశుభ్రత మనందరి బాధ్యత అని అన్నారు. పర్యావరణ పరిశుభ్రత గురించి పలు సూచనలు సలహాలు తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఏ.నాగరాజు, వైస్ చైర్పర్సన్ విజయభాస్కర్ రెడ్డి మున్సిపల్ స్పెషలాఫీసర్ శ్రీనివాసులు, వార్డు కౌన్సిలర్ కార్యాల సిబ్బంది ఆర్పీలు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వాటర్ ట్యాంక్ ను వినియోగంలోకి తీసుకురావాలి



## బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్

పెబ్బేరు. సెప్టెంబర్ 06 (తీన్మార్ న్యూస్): పెబ్బేరు మున్సిపాలిటీలోని పదో వార్డులోని వాటర్ ట్యాంక్ ను వినియోగంలోకి తీసుకురావాలని వనపర్తి జిల్లా బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్, బూరమోని రాములు యాదవ్, శుక్రవారం మహబూబ్ నగర్ లోని పబ్లిక్ హెల్త్ ఈఈ.విజయ్ భాస్కర్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ 1.50 లక్షల సామ్యర్థం గల వాటర్ ట్యాంకు గత 1997వ సంవత్సరంలో నిర్వహించబడింది. దాదాపు 5 వార్డులకు అందుబాటులో వస్తుంది. ఈ వాటర్ ట్యాంక్ నీటి లీకేజ్ తో పాటు రెండు ఫీల్డర్లు మాత్రమే పగలు వచ్చినయి. తమరు ప్రత్యేక చొరవ తీసుకొని ఈ వాటర్ ట్యాంక్ ను పరిశీలించి తగు చర్య తీసుకోవాలని వారిని కోరారు.

# బ్రిడ్జి పనులను పరిశీలించిన చల్లా ధర్మారెడ్డి



పరకాల నియోజకవర్గం, సెప్టెంబర్ 06 (తీన్మార్ న్యూస్): సంగెం మండలం నల్లబెల్లి, నార్లవాయి గ్రామాల శివారులో బ్రిడ్జి నిర్మాణ పనులు అసంపూర్తిగా ఉండడంతో ఇటీవలే కురిసిన వర్షాలకు ఆయా గ్రామాలకు గత పదిరోజులుగా ప్రయాణాలు నిలిచిపోయాయి. విషయం గ్రామస్తులు పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి దృష్టి తీసుకురాగా సదరు కాంట్రాక్టర్, సంబంధిత శాఖ అధికారులకు ప్రజల ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని వెంటనే పనులు ప్రారంభించాలని మాజీ చల్లా ధర్మారెడ్డి సూచించడం జరిగింది. నేడు పనులు పునః ప్రారంభం కాగా శుక్రవారం సాయంత్రం మాజీ ఎమ్మెల్యే బ్రిడ్జి నిర్మాణ పనులను పరిశీలించి త్వరితగతన పనులు పూర్తిచేయాలని అన్నారు. అనంతరం సదరు అధికారులకు, కాంట్రాక్టర్లకు పలు సూచనలు చేశారు. ఈ కార్రృమంలో మాజీ ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# జిట్టా బాలకృష్ణారెడ్డి కన్నుమూత



హైదరాబాద్: గులాబీ పార్టీలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. తెలంగాణ ఉద్యమకారుడు జిట్టా బాలకృష్ణ రెడ్డి మరణించారు. గత కొన్ని రోజులుగా అమన తీవ్ర అనారోగ్యంతో పోరాడుతున్న సంగతి తెలిసిందే. ఎన్నికలు పూర్తయిన తర్వాత ఆయన ఆస్పత్రిలో చేరారు. హైదరాబాదులోని ఓ ప్రముఖ ఆసుపత్రిలో చేరిన య అయన ఇవాళ మరణించినట్లు వార్తలు వస్తున్నాయి. ఇవాళ ఉదయం నుంచి ఆయన ఆరోగ్య పరిస్థితి విషమించిందని వైద్యులు ప్రకటించడం జరిగింది. ఈ నేపథ్యంలోనే వెంటిలేటర్ పైన ఉన్న జిట్టా బాలకృష్ణారెడ్డి మరణించారు. ఈ విషయాన్ని తాజాగా కుటుంబ సభ్యులు నిర్ధారించి నట్లు సమాచారం. ఆయన స్వగ్రామమైన భువనగిరికి జిటా బాలకృష్ణారెడ్డిని కుటుంబ సభ్యులు తీసుకు వెళుతున్నారు. ఇవాళ సాయంత్రం లేదా రేపు ఆయన అంతక్రియలు జరగనున్నాయి. ఇక జిట్టాబాలకృష్ణ మృతి పట్ల గులాబీ పార్టీ నేతలుసంతాపం తెలుపుతున్నారు.

# ప్రైవేట్ హాస్టల్ ఎన్నికల మేనిఫెస్టో విడుదల

- హాస్టల్ అసోసియేషన్ బలోపేతం చేస్తాను
- జిల్లా ప్రైవేట్ హాస్టల్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు





హన్మకొండ జిల్లా, సెప్టెంబర్ 06 (తీన్మార్ న్యూస్): శుక్రవారం హన్మకొండ ఎర్రగట్టుగుట్ట శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం ప్రాంగణంలో, సెప్టెంబర్ 22న జరిగే ప్రైవేట్ హాస్టల్ అసోసియేషన్ ఎన్నికల మేనిఫెస్టో కరపత్రన్ని అధ్యక్షునిగా పోటీ చేస్తున్న ఏరుకొండ పవన్ కుమార్ గౌడ్ విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏరుకొండ పవన్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ వరంగల్ గ్రేటర్ పరిదిలో దాదాపు 400 ప్రైవేట్ హాస్టల్స్ ఉన్నవి, ఈ హాస్టల్ సభ్యుల అందరిని ఒక్కతాటి మీదికి తీస్కోరావడానికి ప్రయత్నం చేస్తానని, హాస్టల్ యాజమాన్య సభ్యుల అభివృద్ధి నా లక్ష్యం అని అన్నారు. నగరంలో ఉన్న అన్ని హాస్టల్ లో ఒకే ఫీజు విధానాన్ని అమలుపరస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మానుపటి రమేష్, రత్నకర్, కృష్ణ, సంగీత్ కుమార్, దివ్య, లక్ష్మి, , రోజా, ప్రేమ్, మున్న, తదితరులు పాల్గొన్నారు.

# ఇంజినీరింగ్ విద్యార్థులు సాంకేతిక నైపుణ్యాలను పెంచుకోవాలి






మహబూబాబాద్ జిల్లా, సెప్టెంబర్ 06 (తీన్మార్ న్యూస్): శుక్రవారం పట్టణంలోని ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థులకు అవగాహన మరియు ఇండక్షన్ కార్యక్రమాన్ని ప్రిన్సిపల్ డాక్టర్ బలరాం నాయక్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రాంచందర్ నాయక్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఇంజినీరింగ్ విద్యార్థులు సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించుకోవాలని, ప్రఖ్యాత సంస్థలు, యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ తదితర సంస్థలు అందించే సర్టిఫికెట్ కోర్సులు చేయాలని, కళాశాలలో చదివే రోజుల్లో చేసే అదనపు కృషి విద్యార్థులకు ఉత్తమ కెరీర్‌తో పాటు అనేక అవకాశాలను అందిస్తుందని అన్నారు. ఈ సందర్భంగా తన చిన్నతనంలో చదువు కోసం పడిన కష్టాలను గుర్తుచేసి తన జీవితకాల పోరాటాలు మరియు తన జీవితంలో వైఫల్యాలు మరియు విజయాలను పంచుకున్నారు. ఈ సందర్భంగా యువ ఇంజినీరింగ్ విద్యార్థులకు అద్భుతమైన సూచనలు, సలహాలు ఇచ్చారు. అనంతరం ఎన్ఐటీ వరంగల్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ శంకర్ మాట్లాడుతూ తెలుగు మీడియం సమస్యల వంటి సాధారణ మరియు గ్రామీణ నేపథ్య విద్యార్థులు భవిష్యత్ జీవితంలో విజయవంతమైన వ్యక్తిగా మారడానికి సమస్యలను అధిగమించి విజయవంతంగా తమ కెరీర్ మార్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఐ సునంద, కురవి ఎస్ఐ సతీష్ పాల్గొని విద్యార్థులకు తమ యొక్క విద్యా జీవితం అనుభవాలను వివరిస్తూ జీవితంలో ప్రతి విద్యార్థి ఉన్నతంగా చదివి విజయాలకు చేరువవ్వడానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ కళాశాల సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అవుట్ పేషెంట్, ఇన్ పేషెంట్లకు మెరుగ్గా వైద్యం అందించాలి

- జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్
- టిపా స్కానింగ్ సేవలను పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలి



ములుగు జిల్లా, సెప్టెంబర్ 06 (తీన్మార్ న్యూస్): అవుట్ పేషెంట్, ఇన్ పేషెంట్లకు మెరుగ్గా వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. వైద్య అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తన ఛాంబర్లో వైద్య ఆరోగ్యశాఖ కార్యక్రమాలు, నేషనల్ హెల్త్ మిషన్ లో నిర్వహిస్తున్న కార్యక్రమాలపై వైద్యాధికారులతో రివ్యూ నిర్వహించారు. ముందుగా వర్షాకాలం కొనసాగుతున్నందున ఈ కాలంలో వచ్చే వ్యాధులకు సంబంధించిన కార్యక్రమం పైన సంబంధిత ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ భవ్యశ్రీ నీ ప్రస్తుత డెంగ్యూ కేసులు మలేరియా కేసులు ఎక్కడ నమోదవుతున్నాయి వాటిని ఏ విధంగా పర్య వీక్షిస్తున్నారు. ప్రస్తుతం ఎన్ని కేసులు ఉన్నవి ఇకముందు ఏవిధంగా కార్యాచరణ తయారు చేసుకుంటున్నారని సమీక్షించగా, జిల్లాలో ప్రతి గ్రామంలో ఆశా ద్వారా అవగాహన కార్యక్రమం ఇంటింటి లార్వా సర్వే వైద్యాధికారుల మెడికల్ క్యాంప్స్ గ్రామపంచాయతీలచే సానిటేషన్ యాక్టివిటీ చేస్తున్నామని ప్రోగ్రాం ఆఫీసర్ తెలిపారు. నేషనల్ ప్రోగ్రాం అయిన అసంక్రమిత వ్యాధుల ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ పవన్ కుమార్ ని షుగర్ బీపీ క్యాన్సర్



పాలియేటివ్ కేర్ ఎల్డర్లికేర్ కార్యక్రమాల గురించి కలెక్టర్ ఆరా తీశారు. ప్రస్తుతం జిల్లాలో 16 వేల మంది బీపీ మందులు వాడుతున్నట్టు 4000 మంది షుగర్ మాత్రలు వాడుతున్నట్లు ప్రోగ్రామ్ ఆఫీసర్ వివరించడం జరిగింది. ఇతర ప్రోగ్రామ్స్ అయినా మాత శిశు సంరక్షణ కార్యక్రమం, పిల్లల టీకా కార్యక్రమాలను కూడా సంబంధిత ప్రోగ్రాం ఆఫీసర్ లైన డాక్టర్ శ్రీకాంత్ డాక్టర్ రణధీర్లను కలెక్టర్ సమీక్షించడం జరిగింది. డి ఎం అండ్ హెచ్ ఓ అన్ని ప్రోగ్రామ్స్ పైన వివరంగా కలెక్టర్ కు తెలియపర్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి వ్యాధి ఏ ప్రాంతంలో ఎక్కువగా నమోదవుతుంది దానికి గల కారణాలను విశ్లేషించాల్సిందిగా రిపోర్ట్స్ సంబంధిత వాట్సాప్ గ్రూపులో పోస్ట్ చేయాల్సిందిగా ఆదేశించారు. ప్రతి మెడికల్ ఆఫీసర్ విధులకు సక్రమంగా హాజరవుతూ ప్రజలతో మంచిగా ప్రవర్తించాలని సూచించారు. ఈ సమావేశంలో డిఎమ్అండ్ హెచ్ ఓ డాక్టర్ అప్పయ్య, డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ విపిన్ కుమార్, ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ పవన్ కుమార్, డాక్టర్ శ్రీకాంత్ డాక్టర్ రణధీర్, డాక్టర్ భవ్యశ్రీ లు పాల్గొన్నారు.

# డిజే మోగితే యజమానులకు మోతే

**సిఐ హుజూర్ నగర్ జి. చరమంద రాజు**




గరిడేపల్లి, సెప్టెంబర్ 06 (తీన్మార్ న్యూస్): హుజూర్ నగర్ సర్కిల్ పరిధిలోని డిజే యజమానులకు కౌన్సెలింగ్ ఇచ్చి ముందస్తుగా తహసీల్దార్ గారి ముందు 17 మందిని బైండోవర్ చేసిన హుజూర్ నగర్ సిఐ జి.చరమంద రాజు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతు సర్కిల్ పరిధిలో డిజె లకు ఎలాంటి పర్మిషన్ లేదని, ఒకవేళ ఎవరైనా చట్టాన్ని ఉల్లంఘించి డిజే పెట్టినట్లైతే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని డిజె బాక్స్ లను సీజ్ చేసి గౌరవ కోర్ట్ లో అప్పగిస్తాము

అలాగే వినాయక చవితి విగ్రహం ప్రతిష్టించే ప్రతి ఒక్కరూ,తప్పని సరిగా, పోలీస్ వారి అనుమతి తీసుకోవాలని, అప్లై చేసిన క్యూర్ కాగితాలు మండపం వద్ద తప్పని సరిగా కలిగి ఉండాలని సర్కిల్ పరిధిలోని వినాయక కమిటీ వారు పోలీస్ వారికి సహకరించి, భక్తి శ్రద్ధలతో పండగ జరుపుకోవాలని కోరినారు.

# కుటుంబ సభ్యులు గ్రూపింగ్ ప్రక్రియను పకడ్బందీగా చేయాలి

**– వ్యవసాయ అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్**



మహబూబాబాద్ జిల్లా, సెప్టెంబర్ 06 (తీన్మార్ న్యూస్): రైతు రుణమాఫీ జరగని లబ్ధిదారుల కుటుంబ సభ్యులు గ్రూపింగ్ ప్రక్రియను పకడ్బందీగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ వ్యవసాయ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఐడిఓసి కార్యాలయంలో రైతు రుణమాఫీ కానీ కుటుంబ సభ్యులు గ్రూపింగ్, వ్యవసాయ రుణాలు రెన్యూవల్, ఎరువులు, పామాయిల్ పంట సాగు తదితర అంశాలపై వ్యవసాయ, ఉద్యాన, బ్యాంకర్లుతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అర్హత కలిగిన ప్రతి రైతుకు రుణమాఫీ జరగాలని అన్నారు. జిల్లాలో 32009 మంది రైతులకు మూడు విడతల్లో 203.91 కోట్ల రుణమాఫీ జరిగిందని అన్నారు. రుణమాఫీ కాని రైతులు 4156 మంది ఉన్నారని, అట్టి రైతులు కానీ వారి కుటుంబ సభ్యులు సమాచారం లభించని కారణంగా రుణమాఫీ కాలేదని, సర్వే ప్రక్రియ జరుగుతున్నదని ఇప్పటి వరకు 2 వేల మంది విచారణ పూర్తి అయిందని, మిగిలిన రైతుల గ్రూపింగ్ ప్రక్రియ ఈ నెల 10వ తేదీ వరకు పూర్తి చేయాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. రైతుల గ్రూపింగ్ ప్రక్రియ ప్రభుత్వ పోర్టల్ లో నమోదు చేస్తున్నట్లు తెలిపారు. రుణాలు తీసుకున్న రైతులు వంటరి వాళ్లు కావడం, కుటుంబ సభ్యుల వివరాలు లభించకపోవడం, ఆధార్ మ్యాపింగ్ కాకపోవడం వల్ల అలాంటి వారికి రుణమాఫీ జరగలేదని, అలాగే ఒకే ఆధార్ నంబర్, బ్యాంక్ ఖాతా నంబర్లు ఒకటే ఉన్న రైతులను గుర్తించాలని బ్యాంకర్లుకు సూచించారు. అలాంటి ఇబ్బందులున్న రైతులను గుర్తించి సమస్య పరిష్కారానికి సత్వర చర్యలు చేపట్టాలని, రైతులను బ్యాంకులకు త్రిప్ప కోవద్దని అన్నారు. చాలా సంవత్సరాలుగా బ్యాంకు లావాదేవీలు నిర్వహించని ఖాతా రైతులకు రుణాలు రెన్యూవల్ చేయుటలో

ఇబ్బందులు వస్తున్నాయని అలాంటి వారికి నూతనంగా బ్యాంకు ఖాతాలు ప్రారంభించుటకు చర్యలు తీసుకోవాలని బ్యాంకర్ల ను ఆదేశించారు. ఇప్పటి వరకు 65 శాతం మంది రైతులకు రెన్యూవల్ జరిగినట్లు తెలిపారు. ఎరువుల లభ్యత గురించి మాట్లాడుతూ జిల్లాలో ఎలాంటి ఎరువుల కొరత లేదని తెలిపారు. 3896 టన్నుల యూరియా అందుబాటులో ఉందని అన్నారు. ఇప్పటి వరకు మన జిల్లాకు 18336 టన్నుల యూరియా సరఫరా జరిగిందని, ఇంకా 4 వేల టన్నుల వరకు రావాల్సి ఉన్నదని తెలిపారు. ఎరువుల నిల్వలు తనిఖీ చేయాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. జిల్లాకు 2 వేల ఎకరాల్లో ఆయిల్ ఫామ్ సాగు లక్ష్యం కేటాయించగా ఇప్పటి వరకు 1024 ఎకరాలు గుర్తించామని, 203 ఎకరాల్లో పూర్తి అయినట్లు తెలిపారు. 458 మంది రైతులు వాటా చెల్లించారని అన్నారు. 171 డ్రిప్ పరికరాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పామాయిల్ పంట సాగుకు ప్రభుత్వం పెద్ద ఎత్తున ప్రోత్సాహకాలు అందిస్తున్నదని రైతులకు అవగాహన కల్పించి పంట సాగు చేపట్టేందుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, జిల్లా వ్యవసాయ అధికారి విజయ భాస్కర్, జిల్లా ఉద్యాన వన శాకాధికారి సంజీవరావు, లీడ్ బ్యాంక్ మేనేజర్ తిరుపతి, వివిధ బ్యాంకుల కంట్రోలింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నేనుసైతం ఆధ్వర్యంలో పూజ సామాగ్రి పంపిణీ

- 237 దేవాలయాలకు, వినాయక మండపాలకు పంపిణీ
- రెండు, మూడు నెలలకు సరిపడా సామాగ్రి పంపిణీ
- సామాజిక కార్యకర్త దిడ్డి ప్రవీణ్ కుమార్



దేవరకద్ర, సెప్టెంబర్ 06 (తీన్మార్ న్యూస్): వినాయక చవితిని పురస్కరించుకొని గత ఐదు రోజులుగా 237 పురాతన దేవాలయాలకు, వినాయక మండపాలకు పూజా సామాగ్రిని పంపిణీ చేస్తున్నట్లు సామాజిక కార్యకర్త,నేనుసైతం స్వచ్ఛంద అధ్యక్షులు దిడ్డి ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ ధూప, దీప, నైవేద్యంతో పాటు 33 రకాల పూజా సామాగ్రితో ఒక్కొక్క కిట్ ను తయారుచేసి స్వచ్ఛందంగా పంపిణీ చేస్తున్నామన్నారు. వినాయక మండపాలకు అవసరమయ్యే పూజ సామాగ్రితో పాటు పురాతన దేవాలయాల్లో ప్రతిరోజు నిత్య పూజకు అవసరమయ్యే అన్ని సామాగ్రిని అందజేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. వనపర్తి, మహబూబ్ నగర్ జిల్లాతో పాటు నాగర్ కర్నూల్, నారాయణపేట,గద్వాల జిల్లాలతోపాటు వరంగల్, కరీంనగర్, నల్గొండ, రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాలో పలు దేవాలయాలకు ఈ ధూపదీప నైవేద్య కార్యక్రమం సామాగ్రిని పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు.

**ఏపీలో సైతం పంపిణీ**

తెలంగాణ రాష్ట్రంతో పాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కర్నూల్, తిరుపతి,నంద్యాల,కడప తదితర జిల్లాలో సైతం పలు పురాతన దేవాలయాలకు, వినాయక మండపాలకు నేనుసైతం స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పూజా సామాగ్రిని పంపిణీ చేస్తున్నట్లు ప్రవీణ్ తెలిపారు.

**సొంత డబ్బులతోనే పంపిణీ**

ఈ ధూప దీప నైవేద్యం పంపిణీ కార్యక్రమంలో ఏ ఒక్కరి నుండి ఒక్క రూపాయి చందాలు గాని, విరాళాలు గానీ తీసుకోకుండా తమ సొంత డబ్బులతో నేనుసైతం స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో వినాయక మండపాలకు పూజ సామాగ్రిని పంపిణీ చేస్తున్నానని ప్రవీణ్ తెలిపారు.వినాయకుని ప్రతిష్టించిన రోజు నుండి నిమజ్జనం చేసే వరకు ప్రతి ఒక్కరు భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాల్లో పాల్గొనాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో నేనుసైతం స్వచ్ఛంద సంస్థ సభ్యులు కొందూరు శ్రీహరి, అశోక్, రెయిన్ బో శ్రీనివాస్, శేఖర్ రెడ్డి,గణేష్ రావు, శ్రీధర్, ఆస్కని నరేందర్, మధు, కృష్ణ, గడ్డం మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత మట్టి వినాయక విగ్రహాల పంపిణీ అభినందనీయం

**జిల్లా ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు**

**జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్**



ములుగు జిల్లా, సెప్టెంబర్ 06 (తీన్మార్ న్యూస్): ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ ఏ అప్పయ్య ఆధ్వర్యంలో ములుగు జిల్లా కలెక్టర్ కు, జిల్లా ఎస్పీ శబరీష్ కు మరియు అదనపు కలెక్టర్ మహేందర్ జీ లకు మట్టి గణపతిలను అందజేసినారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మట్టి గణపతులను పూజించడం వలన పర్యావరణం పరిరక్షించడంతో పాటు కాలుష్యాన్ని నియంత్రించడం జరుగుతుందని అన్నారు. కావున ప్రజలందరూ కూడా మట్టి గణపతి పూజించి విఘ్నేశ్వరుని ఆశీర్వాదం పొందాలని అన్నారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ ఏ అప్పయ్య మాట్లాడుతూ గత పది సంవత్సరాల నుండి ములుగు లయన్స్ క్లబ్ మరియు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ములుగు ఆధ్వర్యంలో గంగిశెట్టి సత్యనారాయణ ఐరన్ మర్చంట్ వారి సహకారంతో ప్రతి సంవత్సరం 300 ఉచిత మట్టి వినాయక పంపిణీ చేయుచున్నామని అన్నారు. ములుగు జిల్లా వాసులందరి కూడా మట్టి గణపతుల పూజించి వాతావరణ కాలుష్యాన్ని అరికట్టాలని ఈ సందర్భంగా వారు కోరారు. గంగిశెట్టి సత్యనారాయణ ఐరన్ మర్చంట్ ములుగు వద్ద శనివారం ఉదయం 7:30 కు పంపిణీ చేసే ఉచిత మట్టి గణపతులను జిల్లా ప్రజలందరూ ఉపయోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వైస్ చైర్మన్ గంగిశెట్టి శ్రీనివాస్, కార్యదర్శి చుంచు రమేష్, జిల్లా ఎంసీ మెంబర్ కొట్టే రాజిరెడ్డి పాల్గొన్నారు.

# జైనూరు బాధితురాలిని పరామర్శించిన మంత్రి సీతక్క

హైదరాబాద్: కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా జైనూర్ మండలంలో ఆటో డ్రైవర్ దాడిలో తీవ్రంగా గాయపడ్డ ఆదివాసీ మహిళ ను గాంధీ ఆసుపత్రిలో మంత్రి సీతక్క గురువారం పరామర్శించారు. ఆదివాసీ మహిళ కు జరుగుతున్న శస్త్ర చికిత్స వివరాలను అడిగి తెలుసుకున్నారు. బాధిత కుటుంబానికి ఎస్టి సంక్షేమ శాఖ తరఫున లక్ష రూపాయల పరిహారాన్ని అందజేసారు. ఘటన విషయంలో కొందరు చేస్తున్న విమర్శలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసారు. దాడి ఘటనను పక్కదారి పట్టించాల్సిన అవసరం ప్రభుత్వానికి లేదు. తక్షణ పరిహారంగా లక్ష రూపాయలు ఇస్తే.. దాన్ని కూడా తప్పు పడతారా? ఆడబిడ్డకు అన్యాయం జరిగిందని తెలవగానే ప్రభుత్వం వెంటనే స్పందించింది. దోషులకు కఠినంగా శిక్ష పడేలా చేయడం మా బాధ్యత. మహిళా సంక్షేమ శాఖ మంత్రిగా, ఆడబిడ్డగా, ఆదివాసి బిడ్డగా నాకు ఇంకా ఎక్కువ బాధ్యత వుంది. అందుకే బాధితురాలికి అన్ని రకాలుగా అండగా వుంటున్నాం. ఎవరు అనుమానాలు పడాల్సిన అవసరం లేదు. నిందితులు ఎంతటి వారైనా కఠినంగా శిక్షిస్తాం. ఇప్పటికే నిందితుని అరెస్ట్ చేసి ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేశాము. చట్ట పరంగా తీసుకోవాల్సిన అన్ని చర్యలు చేపట్టాము. ఘటనకు మతం రంగు పూసేందుకు కొందరు ప్రయత్నిస్తున్నారు. మత కొట్లాటలు లేపేందుకు కొందరు కుట్రలు పన్ను తున్నారు. వారి పట్ల సమాజం అప్రమత్తంగా ఉండాలని అన్నారు.

# పరెడ్డిగూడెంలో పోషణ అభియాన్ కార్యక్రమం

**- పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా తల్లి పిల్లలకు సంపూర్ణ ఆరోగ్యం**

గరిడేపల్లి, సెప్టెంబర్ 06 ( తీన్మార్ న్యూస్): గర్భిణి బాలింతలు మంచి పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా తమ పిల్లలను సంపూర్ణ ఆరోగ్యంతో వుంచుకొవచ్చునని అంగన్వాడీ టీచర్ సుగుణ అన్నారు. గరిడేపల్లి మండల కేంద్రంలోని పరెడ్డిగూడెం గ్రామంలోనీ అంగన్వాడీ కేంద్రం లో ఈ రోజు ఫోషణ మాసం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మాతా శిశు సంపూర్ణ ఆరోగ్య రక్షణే లక్ష్యం గా అంగన్వాడీ కేంద్రాలకు పౌష్టికాహారం పంపిణీ చేస్తున్నదని,అర్హులైన గర్భిణి బాలింతలు పిల్లలు తీసుకోవడం ద్వారా, ఆరోగ్యంగా వుండటం తో పాటు,రోగ నిరోధక శక్తిని పెంపొందించుకొవచ్చునని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్ స్వర్ణ మాట్లాడుతూ దోమల ద్వారా రోగాలు ప్రభలే అవకాశం వున్నందువలన, మనందరం కూడ,మన గ్రామాన్ని, పరిసరా లను, గృహాలను శుభ్రంగా వుంచుకొవాలని ఆమె కోరారు. అంతకు ముందు ఫోషణ మాస ప్రాదన్యతను వివరిస్తూ గ్రామం లో ర్యాలీ నిర్వహించారు. ప్రతి గర్భిణీ స్త్రీ కూడా ప్రభుత్వ హాస్పిటల్లో డెలివరీ కావాలని మోటివేషన్



చేశారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్ స్వర్ణ స్కూల్ టీచర్ సునీత గర్భిణిలు బాలింతలు పిల్లలు పిల్లల తల్లి తండ్రులు పాల్గొన్నారు.

# గణేష్ నిమజ్జనం కొరకు పోలీసువారి అనుమతి తప్పనిసరి

- ♦ డీజే లకు ఎలాంటి అనుమతి లేదు
- ♦ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు తప్పనిసరిగా పోలీసు వారి సూచనలు పాటించాలి
- ♦ మండల ఎస్ఐ లక్ష్మి నర్సయ్య

పాలకీడు, సెప్టెంబర్ 06 (తీన్మార్ న్యూస్): పాలకీడు మండలంలోని గ్రామాల్లో గణేశుని విగ్రహాలు ప్రతిష్టించే వారు, మండపాలకు అలాగే నవరాత్రి ఉత్సవాల తర్వాత నిమజ్జనం కొరకు తప్పనిసరిగా మండల పోలీస్ వారి అనుమతి తీసుకోవాలని ఎస్ఐ లక్ష్మి నర్సయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలం పరిధిలోని పలు గ్రామాలలో శనివారం గణేశుని విగ్రహాలు ప్రతిష్టించే మండపాలకు మరియు విగ్రహాల నిమజ్జనం కొరకు తప్పనిసరిగా పోలీసు వారి అనుమతి తీసుకోవాలని, ఇక్కడ చూపిన లింక్ ద్వారా https://policeportal.tspolice.gov.in/index.హటం ఆన్లైన్ అప్లికేషన్ ద్వారా కానీ నేరుగా స్థానిక పోలీస్ స్టేషన్ కి వెళ్లి సమాచారాన్ని ఇవ్వాలని సూచించారు. మండపాలతో రోడ్డు మొత్తం బ్లాక్ చేయవద్దని, గణేష్ మండపాలు వాహనాలు వెళ్లే దారిలో అడ్డుగా పెట్టవద్దని అన్నారు.డీజే లకు ఎలాంటి లకు అనుమతి లేదని, కేవలం మైక్



పర్మిషన్ తప్పనిసరిగా ఉండాలన్నారు. రాత్రి 10 గంట తర్వాత మైక్లు ఆపివేయాలని కోరారు. కమిటీ ఆర్గనైజర్స్ పోలీస్ స్టేషన్ నందు సంప్రదించి కమిటీ మెంబర్స్ వివరాలు ఇచ్చి పర్మిషన్ తీసుకోవలెనని అన్నారు. మండపాల వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా కమిటీ సభ్యులు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. కమిటీ సభ్యులు గణేష్ ఉత్సవల సందర్భంగా అనుసరించవలసిన మార్గదర్శకాలు మరియు జాగ్రత్తలు తప్పకుండా పాటించాలని, డీజే లకు అనుమతి లేదని, నియమ నిబంధనలను పాటిస్తూ ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు.

# టిపిసిసి అధ్యక్షుడిగా మహేష్ కుమార్ నియామకం పట్ల హర్షం

**- జై గౌడ్ ఉద్యమ జిల్లా అధికార ప్రతినిధి బొల్లగాని సుబ్బు గౌడ్**



పాలకవీడు, సెప్టెంబర్ 06 (తీన్మార్ న్యూస్): గౌడ సామాజిక వర్గానికి చెందిన బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ని టీపీసీసీ అధ్యక్షుడిగా నియమించడం పట్ల జై గౌడ ఉద్యమ సూర్యాపేట జిల్లా అధికార ప్రతినిధి బొల్లగాని సుబ్బు గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకత్వం నిర్ణయం గౌడ సామాజిక వర్గానికి గౌరవాన్నిచ్చే విధంగా ఉందని అన్నారు.మహేష్ కుమార్ గౌడ్ నియామకం గౌడ సామాజిక వర్గం ఆకాంక్షలను ప్రతిబింబిస్తుందన్నారు. నలభై సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమపడిన బడుగు బలహీన వర్గాల ప్రతినిధి శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వారసుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ అని, వివాదరహిత నాయకుడిగా,కాంగ్రెస్ పార్టీలో అత్యంత చురుకైన నాయకులలో ఒకరిగా ఉన్నందుకు సంతోషం వ్యక్తం చేశారు.అలాగే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ నియామకంలో కీలక పాత్ర పోషించినందుకు తెలంగాణ వ్యాప్తంగా గౌడ సంఘాల తరఫున కృతజ్ఞతలు తెలిపారు.ఈ నియామకం గౌడ సామాజిక వర్గానికి కాంగ్రెస్ పార్టీ ప్రాధాన్యతను మరింతగా పెంచుతుందని అన్నారు.మహేష్ కుమార్ గౌడ్ నియామకానికి విశేష కృషి చేసిన తెలంగాణ తల్లి సోనియా గాంధీ కి,ఏ ఐ సి సి అగ్ర నేత రాహుల్ గాంధీ,అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే,తెలంగాణ రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి గార్లకు గౌడ సామాజిక వర్గం తరఫున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

# అతిథి అధ్యాపకులకు ఉద్యోగ భద్రత కల్పించాలని

## డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో అడిషనల్ కలెక్టర్ కు వినతి

హనుమకొండ, సెప్టెంబర్ 06 (తీన్మార్ న్యూస్): ప్రభుత్వ జూనియర్ కాలేజీలో పనిచేసే (గెస్ట్ లెక్చరర్స్) అతిథి అధ్యాపకులకు ఉద్యోగ భద్రతను కల్పించాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) ఆధ్వర్యంలో హనుమకొండ జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలో జిల్లా అదనపు కలెక్టర్ ఏ.వెంకట్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి డి.తిరుపతి మాట్లాడారు.కొత్తగా రిక్రూట్మెంట్ అయ్యే వారితో సంబంధం లేకుండా గెస్ట్ అధ్యాపకులకు ఉద్యోగ భద్రత కల్పించి తగిన న్యాయం చేయాలని, రాష్ట్రవ్యాప్తంగా 405 జూనియర్ కాలేజీల్లో గత పది సంవత్సరాల నుంచి 1654 మంది పనిచేస్తున్నారని, చాలీచాలని వేతనాలతో, రెగ్యులర్ గా జీతాలు రాకున్నా, విద్యార్థుల భవిష్యత్తు ను తీర్చిదిద్దడం కోసం అనేక కష్టాలను ఓర్చుకొని పనిచేస్తుంటే, పాలకులు మాత్రం వారిని పట్టించుకోవడం లేదు, వారి జీవితాలను బజారుకు ఈడుస్తుంది. ఉద్యోగ భద్రత లేక, కనీస వేతనాలు అందక, ఇబ్బందులు పడుతున్న



అతిథి అధ్యాపకులకు ఉద్యోగ భద్రత కల్పించి కనీస వేతనాలు అందించాలని తిరుపతి డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా సహాయకార్యదర్శి ఓ. చిరంజీవి, జిల్లా కమిటీ సభ్యులు కుమార్ స్వామి, డివైఎఫ్ఐ నాయకులు జి.రాహుల్, ఆర్.అరవింద్ లు పాల్గొన్నారు.

# లంక సాగర్ ప్రాజెక్టు కు పోటెత్తిన వరద

**నిండుకుండలా జలాశయం**

ఖమ్మం: ఖమ్మం జిల్లా పెనుబల్లి మండలం లంక సాగర్ ప్రాజెక్టుకు భారీగా వరద రావడంతో ప్రాజెక్ట నిండుకుండలా కళకళలాడుతుంది.

ప్రాజెక్టు సామర్థ్యం 16 అడుగులు ఉండగా ఇటీవల కురిసిన భారీ వర్షాలకు 18 అడుగుల పైనే వరద ప్రాజెక్టు పై నుండి రెండు అడుగుల మేర ప్రవహిస్తుండడంతో దిగువ నున్న పంట పొలాలు నీట మునిగాయి. ఇలా జల కలను సంతరించుకున్న ప్రాజెక్టును చూడటానికి పర్యాటకులు వచ్చి వెళ్తున్నారు. ఏది ఏమైనా ఇంకొక రెండు రోజులు వర్షాలు ఇలాగే కొనసాగితే ప్రాజెక్టుతో పాటు వేసిన పంట నష్టం భారీ స్థాయిలో ఏర్పడే అవకాశం ఉందని రైతులు ఆందోళన పడుతున్నారు.

# పల్లె రోడ్ల ప్రయాణం నరక యాతన!

- **ఓవైపు కంప చెట్లు మరోవైపు గుంతల రోడ్లు**
- **మదనాపురం ఆత్మకూరు భయం భయంగా ప్రయాణం**
- **రోడ్లన్నీ గోతుల మయం వాహనదారుల్లో భయం**
- **ప్రమాదాల బారిన పడుతున్న వాహనదారులు**



దేవరకద్ర, సెప్టెంబర్ 06 (తీన్మార్ న్యూస్): కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలకు మండలంలో రోడ్లన్నీ దెబ్బతిన్నాయి. సరళ సాగర్ ప్రాజెక్టు సైపాన్లు మరియు కానాయ పల్లి శంకర్ సముద్రం గేట్లు ఎత్తడంతో వనపర్తి జిల్లా మదనాపురం మరియు ఆత్మకూర్ వివిధ మండలాల ప్రజలు రామన్ పాడు ప్రాజెక్టు మీదగా వాహనాలు వెళ్తున్నారు. అడుకో గుంత గజానికో గొయ్యిలా రోడ్ల పరిస్థితి మారింది. గుంతల రోడ్లపై ప్రయాణం వాహనదారులకు ప్రాణసంకటంలా ఉంది. రోడ్లపై వర్షపు నీరు నిలువడంతో ఎక్కడ గుంత ఉందో ఎక్కడ లేదో తెలియక ప్రయాణికులు ప్రమాదాలకు గురవుతున్నారు. రోడ్ల మరమ్మతులు చేయక పరిస్థితి మరింత దారుణంగా మారుతోంది.ఓ వైపు గుంతల రోడ్లు మరో వైపు బురద రోడ్లు,ఇంకో వైపు కంప చెట్లు తో నిండిన రోడ్లు మదనాపురం మండలం నుంచి రామన్ పాడ్ ప్రాజెక్టు మీదగా ఆత్మకూరు, అమరచింత, చిన్న చింతకుంట, కౌకుంట్ల, మరికల్ నారాయణపేట జిల్లా మండలాకు వివిధ గ్రామాలకు వెళ్లే ప్రజలు ఇబ్బందులకు గురి అవుతున్నారు.రహదారులన్నీ ప్రమాదకరంగా మారాయి. గుంతల రోడ్లపై ప్రయాణం నరకప్రాయంగా మారింది.ఇవే రోడ్లపై నుంచి ప్రజాప్రతినిధులు,నాయకులు, అధికారులు వెళ్తున్నా వాటి మరమ్మతులు మాత్రం పట్టించుకోవడం లేదని ప్రజలు ఆరోపణలు చేస్తున్నారు. కంప చెట్లు కండ్లకు, ముఖానికి తగిలి గాయాలు అవుతున్నాయని ఆవేదన వ్యకం చేస్తున్నారు. ఈ రోడ్ల దాదాపు కొన్ని సంవత్సరాల నుంచి దెబ్బతిని ఉండడంతో ఆయా గ్రామాల ప్రజలు,



వాహనదారులు అనేక ఇబబందులుపడుతున్నారు. వాహనదారులు కిందపడి గాయాలైన సంఘటనలు చాలా వున్నాయి. వర్షాలకు రోడ్డు కొట్టుక పోయి చాలా లోతు గుంతలు ఏర్పడ్డాయి. రోడ్లన్ని బురదనీరుతో నిండి వాహనదారులు భయంతో వాహనాలు నడపవలసిన పరిస్థితి, ఈ రహదారులలో ఎప్పుడు సూసిన వాహనాలతో రద్దీగా ఉంటాయి. స్కూల్ బస్సులు, ట్రాక్టర్లు,లారీలు, ట్రాలీలు, కార్లు, ఆటోలు, ద్విచక్రవాహనాలు వెళుతుంటాయి. ఎన్నో ఏళ్లుగా గ్రామాల్లో బీటీ రోడ్డు మొదలుకొని పలు రోడ్లు అస్తవ్యస్తంగా గుంతలపడి తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నామని, పాలకులు, సంబంధిత అధికారులు పట్టించుకోవలసిందిగా స్థానిక ప్రజలు కోరుకుంటున్నారు. రోడ్లపై వరద పారి బీటీ కొట్టుకపోయి నామరూపాల్లేకుండా పోయాయి. గుంతల రోడ్లపై వాహనదారులు, ప్రయాణికులు పడిపోయి గాయపడుతున్నారు. గ్రామీణ, పట్టణ ఆస్పత్రులకు వెళ్లే రోగుల పరిస్థితి మరింత దయనీయంగా మారింది. రోడ్లు బాగా లేక వచ్చిన ఆదాయం వాహనాల రిపేర్లకే సరిపోతోందని ఆటో డ్రైవర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ద్విచక్ర వాహనదారులు సైతం బైక్ రిపేర్లకు వందల్లోవెచ్చిస్తున్నారు. అధికారులు స్పందించి పాడైన రోడ్లకు మరమ్మతులు చేయించాలని, ప్రాణ, ఆర్థికనష్టాల నుంచి కాపాడాలని తమను కాపాడాలని ప్రజలు వేడుకుంటున్నారు. ఇదే రహదారుల వెంట అత్యవసర సేవలు 108, 104 మొదలైన రవాణా సేవలు, పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు, ప్రజలు ఈ రహదారి గుండా ప్రయాణించాలంటే నరకం చూస్తున్నారు. అనేకమార్లు ఈ రహదారుల వెంట ప్రయాణిస్తూ మార్గమధ్యలో వాహనాలు ఆగిపోయి హరిగోస పడుతూన్నామని, వాహనాలు రిపేరుకు వస్తున్నాయని తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు గుత్తేదారులు ఈ ప్రాంతాల రహదారులను యుద్ధ ప్రతిపాధికన పనులు చేపట్టి రహదారులను బాగు చేయాలని కోరుతున్నారు.

# జోహార్.! "జిట్టా బాలకృష్ణ" మనసున్న మహానేత

## జిట్టాన్న చావుకు కారణం భువనగిరి ప్రజలు, రాజకీయ పార్టీలే.!

ఎందుకంటే దొంగలను, లంగలను, లూటీ చేసిన లఫూట్ నాయకులకు అవకాశాలు ఎన్నో ఇచ్చారు.! కానీ ఫ్లోరోసిస్ నుంచి బాధపడుతున్న ప్రజలను విముక్తి చేసిన, కొన్ని వందల ఫిల్టర్ వాటర్ మిషన్లు పెట్టిండు.. జూనియర్ కాలేజీ కట్టించిండు.. భువనగిరి ఖిల్లా ను పర్యాటక కేంద్రంగా మార్చిండు.. యువతకు ఆదర్శంగా నిలిచిండు.. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో కీలక పాత్ర పోషించిండు.. తెలంగాణ తల్లీ విగ్రహా రూపకర్త అయినా ఆ మహానేత సేవలు భువనగిరి ప్రజలకు ఇవేవీ కనిపించలేదు..!! ఎన్నిసార్లు పోటీ చేసిన తన సేవలు వినియోగించుకున్నారే... కానీ అవకాశం ఇవ్వకుండా ఆయన మనస్సును బాధపెట్టి మనశ్శాంతి లేకుండా చంపేసింది కేవలం భువనగిరి ప్రజలు, రాజకీయ పార్టీలే అని ముక్తకంఠంతో చెప్పగలము.



జోహార్.! జిట్టా బాలకృష్ణ అన్న' అంటూ.. కన్నీటి నివాళులు అర్పిస్తుంది తీన్మార్ మల్లన్న టీమ్

-అచ్చునూరి కిషన్

# సీసీ కెమెరాల ఏర్పాటుకు 25వేల రూపాయల విరాళం

**♦ ఆత్మకూరు మండలం మాజీ ఎంపీపీ బంగారు శ్రీనివాసులు**

ఆత్మకూర్, సెప్టెంబర్ 06 (తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా ఆత్మకూరు మండలం పిన్నంచర్ల గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటుకు స్వచ్ఛందంగా ఆత్మకూరు మండలం మాజీ ఎంపీపీ బంగారు శ్రీనివాసులు 25 వేల రూపాయలను స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ నరేందర్ కు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ భద్రతకు పరిరక్షణకు గ్రామంలో ఎలాంటి దొంగతనాలు జరిగిన వెంటనే తెలుసుకోవడానికి సిసి కెమెరాలు ఎంతగానో ఉపయోగపడతాయని ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని ఆయన అన్నారు. కాబట్టి గ్రామంలోని యువత తమ స్ఫూర్తితో గ్రామ పెద్దలందరూ సీసీ కెమెరాల



ఏర్పాటుకు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సహకరించాలని ఆయన ఈ సందర్భంగా కోరారు.

# ప్రజా సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట

- **రూ.1.73 కోట్లు కళ్యాణ లక్ష్మి, షాది ముభారక్ చెక్కులు పంపిణీ**
- **17 నుండి 2వ విడత ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ**
- **పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు**

పెద్దపల్లి: ప్రజా సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు తెలిపారు. పెద్దపల్లి పట్టణం ఆర్యవైశ్య భవనంలో 173 మంది కళ్యాణ లక్ష్మి, షాది ముభారక్ లబ్ధిదారులకు రూ. 1,73,45,097 చెక్కులను స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలనలో నియోజకవర్గంలో పలు దఫాలుగా కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేశామని తెలిపారు. ఈనెల 17న రెండో విడత ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రభుత్వం పెద్ద ఎత్తున చేపడుతుందని, గతంలో దరఖాస్తులు చేసుకున్న లబ్ధిదారులకు ప్రభుత్వం అందించే పథకాలలో కొన్ని అందకపోవడంతో తిరిగి రెండో విడత కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నామని పేర్కొన్నారు. 17 న అర్హులైన ప్రతి ఒక్కరి నుండి అధికారులే లబ్ధిదారుల ఇండ్ల వద్దకు వచ్చి దరఖాస్తులు తీసుకుంటారని చెప్పారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం 10 ఏళ్లలో ఒక్కరికి కూడా రేషన్ కార్డు అందించిన పాపాన పోలేదని మండిపడ్డారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి అర్హులైన నిరు పేదలందరికీ రేషన్ కార్డు అందించే విధంగా కృషి చేస్తుందని అభయమిచ్చారు. సబ్బండ వర్గాల ప్రజలకు మేలు చేసేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. కాంగ్రెస్ చేసే మంచి పనులను ఓర్వలేక ప్రతిపక్షాలు అసత్య ప్రచారాలకు తెరలేపాయని, వారికి ప్రజల చేతిలో గుణపాఠం తప్పదని హెచ్చరించారు. ప్రజల కోసమే తాము పని చేస్తామని, ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవ చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో తహసీల్దార్ రాజ్ కుమార్, నాయకులు నూగిల్ల మల్లయ్య, ఎడెల్లి శంకర్, బూతగడ్డ సంపత్, మస్రత్, ఈర్ల స్వరూప, నెత్తెట్ల కుమార్, కొమ్ము శ్రీనివాస్, కౌన్సిలర్లు, కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి తహసీల్దార్ రాజ్ కుమార్ గారు, పట్టణ కౌన్సిలర్లు, మండల మాజీ సర్పంచ్లు, ప్రజా ప్రతినిదులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# పరకాలలో పర్యటించిన చల్లా ధర్మారెడ్డి





పరకాల, సెప్టెంబర్ 06 (తీన్మార్ న్యూస్): పరకాల పట్టణంలో శుక్రవారం పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి పర్యటించారు. పర్యటనలో భాగంగా పట్టణంలో ఇటీవలే వివిధ కారణాలతో మృతిచెందిన రాజీపేట గ్రామానికి చెందిన జర్నలిస్టు గువ్వ రాజేష్ తండ్రి గువ్వ రాములు మరియు బిఆర్ఎస్ యువజన నాయకులు బొచ్చు బాబురావు తండ్రి బొచ్చు రాజయ్య కుటుంబాలను పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుల చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి మృతికి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. మాజీ ఎమ్మెల్యే వెంట పరామర్శించిన వారిలో కౌన్సిలర్లు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు ఉన్నారు.

# జైనూరు లో టెన్షన్

అదిలాబాద్: కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా జైనూరులో టెన్షన్ వాతావరణం నెలకొంది. అక్కడ వెయ్యి మంది పోలీసులతో పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. కర్ఫ్యూతో పాటు జైనూరులో 144 సెక్షన్ అమలు చేస్తున్నారు. బయటి వ్యక్తులు జైనూరు వెళ్ళడానికి అనుమతి లేదని జిల్లా ఎస్పీ తేల్చి చెప్పారు. జైనూరు మండలం దేవుగూడకు చెందిన ఆదివాసీ మహిళ (45)పై షేక్ మగ్దూం అనే ఓ ఆటోడ్రైవర్ లైంగిక దాడికి యత్నించడంతోపాటు తీవ్రంగా గాయపర్చినట్లు ఆరోపణలు ఉన్నాయి. అది రోడ్డు ప్రమాదంగా చిత్రీకరించినట్లు వార్తలు వచ్చాయి. ఈ ఘటన కారణంగానే జైనూరులో ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి. ఈ ఘటనపై సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ గౌష్ ఆలం హెచ్చరించారు. ప్రజలందరూ సంయమనం పాటించాలని అన్నారు. పోలీసు యంత్రాంగం నిందితుడిపై కేసులను నమోదు చేసిందని, దర్యాప్తు కొనసాగుతుందని చెప్పారు. కారకులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. సోషల్ మీడియాలో వచ్చే వదంతులను నమ్మవద్దని తెలిపారు. వదంతులను ప్రచారం చేస్తూ మతాల మధ్య చిచ్చుపెట్టే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. సోషల్ మీడియాపై జిల్లా పోలీసు యంత్రాంగం నిఘా ఏర్పాటు చేసిందని నిజా నిజాలు తెలుసుకోకుండా ప్రచారం చేసిన వారిపై, వాట్సాప్ గ్రూప్ అడ్మిన్ లపై చర్యలు తీసుకుంటామని వార్నింగ్ ఇచ్చారు. వారిపై కేసులు కూడా నమోదు చేస్తామని తెలిపారు. ముఖ్యంగా జైనూరులో 144 సెక్షన్ అమలులో ఉందని ఇతర ప్రాంతాలవారికి జైనూరు రావడానికి అనుమతి లేదని తేల్చి చెప్పారు. టౌన్ చుట్టూ చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేయడం జరిగిందని ఎస్పీ తెలిపారు. తప్పు చేసిన వారికి శిక్షలు తప్పవని జిల్లా ఎస్పీ హెచ్చరించారు. హైదరాబాద్ లోని గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న జైనూర్ బాధితురాలిని ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ గారు ఆసుపత్రికి వెళ్లి పరామర్శించారు. డాక్టర్ లతో మాట్లాడి మహిళ ఆరోగ్య పరిస్థితిపై అరా తీశారు. మెరుగైన వైద్యాన్ని అందించాలని డాక్టర్లకు సూచనలు చేశారు.

మహిళపై జరిగిన ఘనటను తీవ్రంగా ఖండించారు. రాష్ట్ర ప్రభుత్వం నిందితుడిపై కఠిన చర్యలు తీసుకుంటుందని అన్నారు. నిందితుడిని పోలీసులు అరెస్ట్ చేయడం జరిగిందని అన్నారు. ఇరు వర్గాలు సంయమనం పాటించాలని, నిందితుడిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే రూ.10 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు.

# పోలీసులకు కలవరపెడుతున్న ఘటనలు

మహబూబ్ నగర్: వరుస ఘటనలు ఆ జిల్లాలో పోలీసులను కలవరపెడుతున్నాయి. కేవలం 15రోజుల వ్యవధిలోనే ఐదుగురు సిబ్బందిపై చర్యలు తీసుకోవడం సంచలనంగా మారింది. ఇల్లీగల్ వ్యవహారాలు, రాజకీయ జోక్యానికి ఖాకీలు బలవుతున్నారు. దీంతో ఆ జిల్లాలో పోలీసులకు ఎప్పుడూ ఏ ఉపద్రవం ముంచుకోస్తుందోనని ఆందోళన చెందుతున్నారు. మరోవైపు ఖాకీల లీలలపై జిల్లా ప్రజల్లో తీవ్ర చర్చలు నడుస్తున్నాయి. ఉమ్మడి పాలమూరు జిల్లాలో జోగుళాంబ గద్వాల్ జిల్లా పోలీసుల వ్యవహారం సంచలనంగా మారింది. ఎప్పుడూ ఎదో అంశంలో కీలకంగా వ్యవహరిస్తూ వార్తలోకి ఎక్కుతున్నారు. ఇటీవలే పోలీస్ ఉన్నతాధికారుల చర్యలు గద్వాల్ ఖాకీల గుండెల్లో రైళ్లు పరుగెత్తిస్తున్నాయి. అయితే అనవసర రాజకీయ వ్యవహారాలు, ఇల్లీగల్ దందాల్లో జోక్యం చేసుకుంటుడంతో విచారణలు అనంతరం చర్యలు తప్పడం లేదు. జిల్లాలోని ఉండవల్లి సమీపంలో పేకాట స్థావరంపై దాడిచేసిన పోలీసులు చేతివాటం ప్రదర్శించారు. స్వాధీనం చేసుకున్న నగదులో కొంత మాత్రమే చూపించారని ఆరోపణలు వినిపించాయి. పేకాట స్థావరంపై దాడి అనంతరం నగదుతోపాటు బంగారు ఆభరణాలు లాక్కున్నారని ఉన్నతాధికారులకు ఫిర్యాదులు అందాయి. దీంతో రహస్యంగా అంతర్గత విచారణ చేసిన అనంతరం గత నెల 21వ తేదీన వారిపై చర్యలు తీసుకున్నారు. స్పెషల్ బ్రాంచ్ సీఐ జములప్ప, ఎస్సైలు విక్రం, శ్రీనివాసులు విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించారని పేర్కొన్నారు. దీంతో సీఐ జములప్ప మల్టీజోన్ 2 కు, ఎస్సై విక్రంను మహబూబ్ నగర్ ఎస్పీకి, శ్రీనివాసులను జోగుళాంబ గద్వాల్ జిల్లా ఎస్పీకి రిపోర్ట్ చేయాలని అదేశాలు జారీ చేశారు. ఇక గద్వాల్ సీఐ భీమ్ కుమార్ రాజకీయ రచ్చకు బలయ్యాడు. గత నెల 18వ తేదిన మంత్రి జూపల్లి కృష్ణారావును అడ్డుకున్న ఘటనలో నిర్లక్ష్యం గా వ్యహరించారని సీఐ భీం కుమార్‌ను మల్టీజోన్ 2 వీఆర్ కు అటాచ్ చేశారు ఐజీ సత్యనారాయణ. అయితే వాస్తవానికి ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, నియోజకవర్గ ఇంఛార్జ్ సరితా తిరుపతయ్య వర్గ పోరుకు సీఐ బలయ్యాడని టాక్ నడుస్తోంది. జూపల్లి పర్యటనలో భాగంగా జరిగిన ఓ ఘటనలో ఎమ్మెల్యే బండ్ల బావమరిది మోహన్ రెడ్డిపై సీఐ భీమ్ కుమార్ కేసు నమోదు చేశాడని ప్రచారం సాగింది. దీంతో ఎమ్మెల్యే ఫిర్యాదు మేరకే సీఐపై చర్యలు తీసుకున్నారని పొలిటికల్ గా హాట్ టాపిక్‌గా మారింది. ఇక మరో ఎస్సై నాగరాజుపై ఇల్లీగల్ ఎఫైర్ ఆరోపణలు ఇటివలే జిల్లాలో సంచలనం రేపాయి. అలంపూర్ పీఎస్ లో ఎస్సై నాగరాజు స్టేషన్ హౌస్ ఆఫీసర్ గా పనిచేస్తున్నారు. తన భార్యతో వివాహేతర సంబంధం పెట్టుకున్నాడని కర్నూల్ లో పనిచేసే ఓ కానిస్టేబుల్ జోగులాంబ గద్వాల్ జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేశారు. దీంతో ఎస్సై నాగరాజు వ్యవహారం హాట్ టాపిక్ గా మారింది. ఈ యవ్వారంపై స్పందించిన ఉన్నతాధికారులు ఆయనను మహబూబ్ నగర్ వీఆర్ కు బదిలీ చేశారు. గద్వాల్ జిల్లాలో పోలీసుల వరుస వ్యవహారాలు ఉమ్మడి జిల్లాలోనే సంచలనంగా మారాయి. కొద్దిరోజుల్లోనే ఐదుగురు ఖాకీలపై చర్యలు మొత్తం డిపార్ట్‌మెంట్ నే షేక్ చేస్తున్నాయి.

# నిండు కుండలా ప్రాజెక్టులు



హైదరాబాద్: మంజీరా నది పరవళ్లు తొక్కుతున్నది. రాష్టంలో గత వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు అన్ని ప్రాజెక్టులు నిండి పొంగి పొర్లుతున్నా, మంజీరా నది పైన ఉన్నసింగూరు, నిజాం సాగర్ ప్రాజెక్టులు ఇంతవరకు నిండ లేదు. అయితే, గోదావరి, కృష్ణ నదికి వచ్చిన లెవెల్లో కాకపోయినా, గత వారం రోజులుగా మంజీరాకు కర్ణాటక, మహారాష్ట్రల నుండి విరామం లేకుండా వరద వస్తూనే ఉంది. మంజీరా పరివాహక ప్రాంతమైన సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో కూడా భారీ వర్షాలు రావటంతో, ప్రాజెక్టులకు జలకళ సంతరించుకున్నది. కామారెడ్డి , సంగారెడ్డి జిల్లాల బోర్డర్ లో ఉన్న నిజాం సాగర్ ఒక గేట్ బుధవారం సాయంత్రం ఎట్టి నీటిని దిగువకు వదలగా, సింగూరు ప్రాజెక్ట్ గేట్లు గురువారం ఎత్తడానికి నీటిపారుదల శాఖ అధికారులు సమాయత్తం అవుతున్నారు. మహారాష్ట్ర లో ఉన్న బాలఘాట్ రేంజ్ లో పుట్టే మంజీరా నది మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల గుండా ప్రయాణించి, సంగారెడ్డి జిల్లాలోని జన్వాడ వద్ద తెలంగాణలోకి ప్రవహిస్తున్నది. మంజీరా మీద అతి పెద్ద ప్రాజెక్ట్ అయినా సింగూరు ను, సంగారెడ్డి జిల్లాలోని పుల్కల్ మండలంలో నిర్మించారు. ఆ ప్రాజెక్ట్ పూర్తీ నిల్వ స్థాయి 29. 91 టీఎంసీలు. గురువారం ఉదయం ప్రాజెక్ట్ లోకి 45,000 క్యూసెక్స్ వస్తుండగా, ప్రాజెక్ట్ లో నీటి నిల్వ 27. 81టీఎంసీలకు చేరుకున్నది. జెన్కో అధికారులు, విద్యుత్ ఉత్పత్తిని ప్రారంభించనున్నారు. మధ్యాహ్నం, 12 గంటల వరకు ప్రాజెక్ట్ గేట్లు తెరిచి నీటిని కిందకి వదలనున్నారు. కామారెడ్డి జిల్లాలో ఉన్న, నిజాం సాగర్ లో పూర్తి స్థాయి నీటి మట్టం 17.801 టీఎంసీలు కాగా, ఇప్పటివరకు నీటిమట్టం 16.5 టీఎంసీలు చేరుకున్నదినీటి పారుదల శాఖ అధికారులు మాత్రం, ప్రభుత్వ ప్రధాన సలహాదారు అయినా, పోచారం శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా ఒక క్రెస్ట్ గేట్ లేపి 2,000 ల క్యూసెక్కు ల నీటిని కిందకు వదలటం ప్రారంభించారు. ప్రస్తుతం, నిజాం సాగర్ లోకి సుమారుగా 30,000 క్యూసెక్కుల ప్రవాహం వస్తుంది. సింగూరు గేట్లు పైకి లేపటం వలన, ఇంకా ఆ ప్రవాహం మరింత పెరగనున్నది. సింగూర్ కింద, సంగారెడ్డి పట్టణం దగ్గర నిర్మించిన మంజీరా డాం కూడా పొంగి పొర్లతున్నది. మంజీరా డాం పూర్తి స్థాయి నీటి నిల్వ 1.5 టీఎంసీలు కాగా, ప్రాజెక్ట్ నిండుకుండా ల మారటంతో, క్రెస్ట్ గేట్లు లేపి మంగళవారం సాయంత్రమే నీటని కింద నది ప్రవాహంలోకి వదిలారు. మెదక్ జిల్లాలోని మంజీరా నదిపైన నిర్మించిన ఏడుపాయలప్రాజెక్ట్ కూడా గత వారం రోజులుగా పొంగిపొర్లుతున్నది. అదేవిధంగా , సంగారెడ్డి, మెదక్ జిల్లాలో మంజీరకు, గోదావరికి ఉపనదులైన నక్కవాగు, నల్లవాగు, హల్దీవాగు, కూడాలేరు, మోయతుమ్మెద వాగు, పెద్ద వాగు, గుండు వాగు, సిద్దిపేట వాగు, మరెన్నో వాగులు పొంగిపొర్లుతున్నాయి. నల్లవాగు పైన నిర్మించిన, నల్లవాగు ప్రాజెక్ట్ కూడా గత మూడు రోజులుగా పొంగిపొర్లుతున్నది. సంగారెడ్డి, కామారెడ్డి జిల్లా మధ్యలో ఉన్న పోచారం డ్యామ్ కూడా మూడురోజుల పంగుతున్నది. ప్రాజెక్టులకు జలకళ సంతరించుకోవడంతో, యాసంగి పంటలకు కూడా సాగు నీటికి ఎటువంటి డొక ఉండదని రైతులు ఆనందంలో మునిగి తేలుతున్నారు.

# పడిపోతున్న జాబ్ మార్కెట్

న్యూఢిల్లీ: ప్రపంచ వ్యాప్తంగా నెలకొన్న ఆర్థిక సంక్షోభం కారణంగా అనేక ప్రముఖ కంపెనీలు కూడా ఉద్యోగ నియామకాల విషయంలో ఆచితూచి వ్యవహరిస్తున్నాయి. చిన్న కంపెనీలు అయితే ఖర్చులు తగ్గించుకుంటున్నాయి. ఉద్యోగా నియామకాలు నిలిపివేశాయి. ఉన్నవారిని కూడా తొలగిస్తున్నాయి. కంపెనీలకు ప్రోత్సాహం లేకపోవడంతో భారత్‌లోని ప్రముఖ విశ్వవిద్యాలయాలు, కళాశాలల్లో చదివిన విద్యార్థులకు కూడా ఉద్యోగాలు దొరకడం లేదు. విదేశీ విశ్వవిద్యాలయాల్లో చదివిన విద్యార్థుల పరిస్థితి కూడా ఇలాగే ఉంది. తాజాగా బాంబే ఐఐటీలో చదివిన విద్యార్థులకు వార్షిక వేతనం రూ.4 లక్షలతో ఉద్యోగాలు ఇవ్వడం పరిస్థితికి అద్దం పడుతోంది. ప్రముఖ కళాశాలల్లో చదివినా ఎక్కువ వేతనాలు ఇచ్చే పరిస్థితి లేదన్న భావన కనిపిస్తోంది. ఇప్పటికే కాగ్నిజెంట్ నెలకు రూ. 20 వేలతో ఉద్యోగ నోటిఫికేషన్ విడుదల చేసింది. అయితే దానిపై సంస్థ వివరణ కూడా ఇచ్చింది. కానీ, ప్రస్తుతం బాంబే ఐఐటీయన్లకు కూడా మంచి వేతనాలు రాకపోవడం ఆందోళనకు గురిచేస్తోంది. బాంబే ఐఐటీలో చదివిన విద్యార్థులకు గతంలో కంపెనీలు రూ.కోటి వేతన ప్యాకేజీతో ఉద్యోగాలు ఇచ్చేవి. కానీ రూ.4 లక్షల అత్యల్ప ప్యాకేజీతో నియమించడం ఆర్థిక సంక్షోభానికి అద్దం పడుతోంది. అయినా విద్యార్థులు ఉద్యోగాల్లో చేరడం ప్రస్తుత జాబ్ మార్కెట్ పరిస్థితిని తెలియజేస్తుంది. ప్రపంచ సంస్థలతో చూసుకుంటే.. బారత్‌ల ఇప్పటికీ కొన్ని ఉద్యోగ నియామకాలు జరుగుతున్నాయి. జీతంతో సంబంధం లేకుండా, అందరికీ కాకపోయినా చాలా మందికి ఆఫర్లు వస్తున్నాయి. అయితే యూఎస్‌ఏ, యూకే, ఆస్ట్రేలియా, కెనడా వంటి దేశాలలో పరిస్తితి దారుణంగా ఉంది. కొత్త ఉద్యోగాలు అటుంచి.. ఉన్న ఉద్యోగాలే ఉంటాయో ఊడతాయో తెలియని పరిస్థితి. వాస్తవానికి, ఐఐటీ బాంబే నుండి గ్రాడ్యుయేట్‌లందరికీ ప్లేస్‌మెంట్‌లు రాలేదు. అనేక బహుళజాతి మరియు భారతీయ కంపెనీలు ప్లేస్‌మెంట్ ఇంటర్వ్యూలకు వచ్చాయి, కానీ విద్యార్థులు జాగ్రత్తగా ఎంచుకున్నారు. కొందరు కోటి రూపాయల ప్యాకేజీతో ఉద్యోగాలు కూడా పొందారు. మొత్తం 364 కంపెనీలు ఆఫర్ చేశాయి. 1,650 మందికి ఉద్యోగాలు, 22 మంది విద్యార్థులకు కోట్లాది రూపాయల ప్యాకేజీలు వచ్చాయి. ఈ ప్యాకేజీలు ఎలా ఉన్నా, మునుపటి కంటే సంఖ్యలు తక్కువగా ఉన్నాయి. 2,414 మంది విద్యార్థుల్లో 1,979 మంది క్యాంపస్ ప్లేస్‌మెంట్స్‌లో పాల్గొనగా, 1,475 మంది ఆఫర్ లెటర్‌లు అందుకున్నారు. 78 మంది విద్యార్థులు విదేశాల్లో ఉద్యోగాలు సాధించారు. మిగిలిన వారు ఇప్పటికీ ఉపాధి లేకుండా ఉన్నారు. జాబ్ మార్కెట్ చూసి దేశంలోని ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు ఇప్పుడు ఆందోళన చెందుతున్నారు, ఐఐటి విద్యార్థులు సంవత్సరానికి రూ. 4 లక్షల ఆఫర్‌లను అంగీకరించవలసి వస్తే, తమ పరిస్థితి ఏంటని భయపడుతున్నారు. లక్షలాది రూపాయలు వెచ్చించి అమెరికాలో చదువుతున్న విద్యార్థులకు అన్నింటికంటే దయనీయమైన దుస్థితి. చాలా మంది ఉద్యోగాలు దొరక్క స్వదేశానికి వెళ్తున్నారు. రానున్న సంవత్సరాల్లో పరిస్థితి మరింత దిగజారుతుందని సంబంధిత వర్గాలు చెబుతున్నాయి.

# వెలుగులోకి అక్రమ నిర్మాణాలు

హైదరాబాద్: హైడ్రా దెబ్బకు అడ్డగోలు ఆక్రమణలు, హద్దుమీరిన నిర్మాణాలు ఒక్కొక్కటిగా వెలుగు చూస్తున్నాయి. ప్రకృతికి కూడా హైడ్రాకు అండగా ఉంటుంది అన్నట్లుగా వర్షాల ప్రభావంతో చెరువులను ఆక్రమించి కట్టిన నిర్మాణాలు బయటపడుతున్నాయి. తాజాగా నిజాంపేట్ లోని పత్తికుంట చెరువుకు చెందిన ఎఫ్ టి?ఎల్ పరిధిని సైతం ఆక్రమించిన కబ్జాబాబులు ఏకంగా బహులంతస్తుల కాలేజి నిర్మించడంతోపాటు ఏళ్లతరబడి ప్రభుత్వ స్థలంలో కాలేజి నిర్వహించడంతోపాటు ఇప్పుడు వారి ప్రాణాలనే ప్రమాదంలో నెట్టింది. పత్తికుంట చెరువు పది ఎకరాల విస్తీర్ణంలో సర్వే నెంబర్ 127లో పరిధిలో కొన్ని దశాబ్దాలుగా విస్తరించి ఉంది. అయితే ఆ తరువాత కాలంలో కబ్జాదారులకు వంతపాడుతున్న కొందరు అధికారలు చెరువుకు సంబంధించి ప్రైమరీ నోటిఫికేషన్ లో ఐదు ఎకరాలు మాత్రమే చూపించారు. దీనిపై కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తే మరోసారి పూర్తి విస్తీర్ణం పదిఎకరాల లెక్కలు బయటకు తీసారు. ఇప్పుడు పది ఎకరాలు చెరువు కాస్త కేవలం ఐదు ఎకరాలు మాత్రమే ఉంది. మిగతా ప్రాంతంలో ఏకంగా ఎఫ్ టిఎల్ పరిధిలో అడ్డగోలుగా నిర్మాణాలు చేపట్టారు. ఈ చెరువు ఎఫ్ టిఎల్ పరిధిలో నిర్మించిన ఎస్ ఆర్ జూనియర్ కాలేజి వివాదంగా మారింది. తాజాగా భారీ వర్షాల నేపధ్యంలో ఏకంగా కాలేజి సెల్లార్ లో ఒక్కసారిగా నీరు ఉబికి పైకి రావడంతో విద్యార్దుల్లో ఆందోళన నెలకొంది. చెరువును ఆక్రమించి నిర్మించిన కట్టడం కావడంతో ఎగువ నుండి వస్తున్న వరదనీరు, భూమిలో పైకి ఉబికి వస్తున్న వరద నీటితో సెల్లార్ నీటితో నిండిపోవడంతోపాట కాలేజి భవనం కూలే ప్రమాదం ఉండటంతో అధికారుల రంగంలోకి దిగారు. విద్యార్దులను కాళీచేయించి కాలేజి సెల్లార్ ప్రాంగణాన్ని తాత్కాలికంగా సీజ్ చేసారు. ఆక్రమించి కట్టిన భవనం అంటే పరువుపోతుందని భావించిన కాలేజి యాజమాన్యం అతి తెలివి ప్రదర్శించి విద్యార్దులకు భారీ వర్షాల నేపథ్యంలో సెలవులు ఇస్తున్నామని చెప్పి వారి ఇళ్లకు పంపివేశారు. ఇప్పుడు ఏ క్షణం కూలుతుందో తెలియని కాలేజి భవనం. తరగతులు ఎప్పుడు తిరిగి ప్రారంభిస్తారో తెలియని అయోమయంలో ఇంటర్ మొదటి ,రెండవ సంవత్సరాకు చెందిన 500మందికి పైగా విద్యార్దుల జీవితాలు ప్రమా?దంలో పడ్డాయి. దీనికి ప్రధాన కారణం నిబంధనలు పాటించకుండా చెరువును ఆక్రమించి భవనం కడుతుంటే కళ్లు మూసుకుని అనుమతులు మంజూరు చేసిన అధికారులు. ఇప్పటికే అడ్డగోలు అనుమతులపై, అప్పటి అధికారులపై ద్రష్టిపెట్టిన హైడ్రా ఎస్ ఆర్ జూనియర్ కాలేజికి అనుమతులు ఇచ్చిన వారిపై చర్యలు తీసుకోవాలని స్దానికులు డిమాండ్ చేస్తున్నారు. ఎఫ్టీఎల్ పరిధిలో నిర్మాణం, ఇప్పుడు చెరువు నీరుచేరి కూలేదశలో భవనం ఉంటంతో గుట్టుచప్పుడు కాకుండా సెల్లార్ లో నిటీని పైప్ లైన్ ద్వారా చెరువులోకి తరలిస్తున్నారు.

ఆక్రమణ వ్యవహారంపై నిర్వాహకులతో మాట్లడే ప్రయత్నం చేసింది ఏబిపి దేశం. చెరువులో కాలేజి నిర్మాణంపై నిర్వాహకులు ఏమంటున్నారంటే.. అన్ని అనుమతులూ తీసుకునే కాలేజి భవనం నిర్మాణం చేపట్టాము. గ్రామపంచాయితి పదేళ్ల క్రితమే మాకు అనుమతులు ఇచ్చింది. సెల్లార్ లో నీరు వస్తున్నమాట వాస్తవం ,కానీ అవి చెరువునీరు కాదు. ఎఫ్ టిఎల్ పరిధి ఐదు ఎకరాలు మాత్రమే ఉందని మావద్ద ఆధారాలున్నాయి. చట్టపరంగా ముందుకు వెళ్తాం అంటున్నారు ఎస్ ఆర్ జూనియర్ కాలేజి భవన నిర్వాహకులు. అయితే వాస్తవా?లకు విరుద్దంగా నిర్వాకులు వివరణ ఉందని స్దానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అప్పట్లో అధికారులను తప్పుదోవపట్టించి చెరువును ఆక్రమించారని విమర్శిసున్నారు. గ్రామ పంచాయితీ అనుమతులు ఉంటే జి ప్లెస్ టూ నిర్మాణం మాత్రమే చేపట్టాలి. ఇంతలా భారీ కాలేజి నిర్మాణం ఎలా చేపట్టారని ప్రశ్నిస్తున్నారు.

# అంతా ఆమెదే హవా...

హైదరాబాద్: తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి తొమ్మిది నెలలు అవుతుంది. గత పదేళ్ళు అధికారం లేక అష్టకష్టాలు పడ్డ కాంగ్రెస్ కేడర్‌కు అధికారంలోకి రాగానే రెట్టింపు ఉత్సాహం ఇచ్చింది. ఈ నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి పీసీసీ అధ్యక్షుడిగా జులై 27వ తేదీతో తన పదవీ కాలం ముగిసినప్పటికీ, ఇప్పటివరకు హైకమాండ్ నూతన పీసీసీ అధ్యక్షుడిని నియమించలేదు. సీఎం రేవంత్ రెడ్డి పాలనపై దృష్టి పెట్టి పదేళ్లు అస్తవ్యస్తంగా తయారైన తెలంగాణను గాడిలో పెట్టడానికి తీవ్రంగా కష్టపడుతున్నారు. నిత్యం సచివాలయానికి అందుబాటులో ఉంటూ సహచర మంత్రులతో సమీక్ష సమావేశాలు నిర్వహిస్తూ పాలనపై సీరియస్ గా దృష్టి పెట్టాడు. రేవంత్ రెడ్డి అపధర్మ పీసీసీ అధ్యక్షుడిగా అడపాదడప గాంధీభవన్‌లో పార్టీ కార్యక్రమాలకు హాజరవుతున్నారు. కానీ పూర్తిస్థాయిలో పాలన దృష్టి పెట్టి, పార్టీ కార్యక్రమాలకు సమయం కేటాయించలేకపోవడంతో పార్టీలో కొంత స్తబ్దత నెలకొంది. కేడర్ అయోమయంలో పడింది. ఈ నేపథ్యంలో పార్టీ చేరికలపై పార్టీ వ్యవహారాలపై ఇంచార్జ్ దీపాదాస్ మున్సీ పూర్తిగా పార్టీలో ఇన్వాల్వ్ అయి, గాంధీభవన్ అందుబాటులో ఉంటూ దూకుడుగా వ్యవహరిస్తోంది. మరొక వైపు కష్టపడి పార్టీని అధికారంలోకి తీసుకురా రావడానికి కష్టపడ్డ కార్యకర్తలు పరిస్థితి గందరగోళంగా తయారైంది, ఇంచార్జ్‌గా దీపదాస్ మున్సీ పార్టీ వ్యవహారాల్లో అనుకున్న దాని కంటే ఎక్కువ కలగజేసుకుని కష్టపడ్డ వారిని కాదని కేవలం గాంధీభవన్ చుట్టూ చక్కర్లు కొడుతున్న నేతలకే కార్పొరేషన్ పదవుల్లో ప్రియారిటీ దక్కుతుందని పార్టీ వర్గాల్లో టాక్ వినిపిస్తుంది. సరైన కేడర్‌ను పట్టించుకోకపోవడంతో మొదటి నుంచి కష్టపడ్డ తమ పరిస్థితి ఏంటని ఆ నేతలు పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి దగ్గర తమ గోడు వెళ్లబోసుకుంటున్నారని, గాంధీభవన్ వర్గాలలో చర్చ జరుగుతుంది. కాంగ్రెస్ ఇంచార్జ్ దీపాదాస్ మున్సీ కి పార్టీపై పూర్తిగా అవగాహన లేకపోవడంతో కేవలం తనతో సన్నిహితంగా ఉన్న వారికి కార్పొరేషన్ పదవులు కట్టబెట్టడానికే ప్రాధాన్యత ఇస్తుందని, కష్టపడ్డ వారిని పట్టించుకోట్లేదని విమర్శలు వినిపిస్తున్నాయి. సీఎం రేవంత్ రెడ్డి పీసీసి అధ్యక్షుడిగా తన పదవి కాలం ముగియడంతో పార్టీ వ్యవహారాలను తగ్గించి, పాలనపై పూర్తి స్థాయిగా దృష్టి సారించడంతో తమ గోడు ఎవరు వింటారు. పార్టీ కోసం కష్టపడ్డ తమని గుర్తించి ఎవరు. కార్పొరేషన్ పదవులలో అవకాశం ఇస్తారని కొంత మంది నేతలు సన్నిహితుల దగ్గర తమ తమ బాధ వెళ్లగక్కుతున్నారట. మరీ వాళ్ళ గోడు వినిపించుకుని కష్టపడ్డ వారికి గుర్తింపు లభిస్తుందా లేదా అనేది చూడాలి..!

# 8 ఏళ్లకే కూలిన వంతెన

కరీంనగర్: కరీంనగర్ జిల్లా రామడుగు మండలంలోని మోతే వాగు తెగిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రామడుగు మండలం చుట్టుపక్కల ఉండే గ్రామాలు అన్ని కరీంనగర్ చేరుకోవాలంటే ప్రధానమైన రహదారి రామడుగు వంతెన . ఈ వంతెన వరద ప్రవాహానికి తెగిపోవడంతో చుట్టుపక్కల ప్రజలంతా చొప్పదండి మండలం పెగడపల్లి మండలం పైనుంచి గంగాధర మీదుగా సుమారు 20 కిలోమీటర్ల మేర వెళ్లాల్సి నా పరిస్థితి ఏర్పడింది. గతంలో చొప్పదండి ఎమ్మెల్యే బొడిగె శోభ బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో గత ఎనిమిది సంవత్సరాల క్రితం ప్రారంభించిన రామడుగు వంతెన నిర్ధాక్షనంగా నిలిపివేశారని స్థానికంగా చెబుతున్నారు. వంతెన నిర్మించే పరిసర ప్రాంతాల్లో ఉండే రైతులు భూములు కోల్పోవడంతో వారికి నష్టపరిహారం ఇవ్వకపోవడంతో ఈ వంతెన ఆగిపోయింది. అయితే బిఆర్ఎస్ హయాంలో ఆ ప్రభుత్వం తమకు అన్యాయం చేసేందుకు చూశారని అందుకోసమే ఈ బ్రిడ్జి నిర్మాణం పనులు ఆపేశామని ఇక్కడ ఉండే రైతులు చెబుతున్నారు. ఎన్నో ఏళ్లుగా ఎదుర్కొంటున్న రామడుగు మండల ప్రజలు కష్టాన్ని ఎవ్వరూ పట్టించుకోలేదని ఇక్కడ ఉండే గ్రామస్తులు వాపోయారు. సాక్షాత్తు మంత్రి కొప్పుల ఈశ్వర్ ఈ రామడుగు గ్రామం మీదుగా సందర్శించేవారని ఎన్నడూ కూడా తమ కష్టాలు పట్టించుకోలేదని గ్రామస్తులు చెబుతున్నారు. ఇప్పుడు రాష్ట్రంలో వర్షాలు ఎక్కువగా కురవడంతో రామడుగు మండలంలోని మోతే వాగు ప్రవాహం ఎక్కువ అవ్వడం ఈ వాగు తెగిపోవడంతో ఇక్కడ ఉండే చుట్టుపక్కల ప్రాంతాల్లో ప్రజలు నిత్యవసర పరిస్థితుల్లో కిలోమీటర్ల మేర తిరిగి తమ గమ్యస్థానాలకు చేరుకుంటున్నామని అంటున్నారు గ్రామస్తులు. అయితే గత ప్రభుత్వం నిర్లక్ష్యం వలన ఆగిపోయిన ఈ పనులు ఎన్నో ఏళ్ల తర్వాత ఈ వర్షం దాటికి మళ్ళీ ప్రారంభం అయ్యాయి. చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చొరవతో రైతులకు భరోసాను ఇవ్వడంతో తిరిగి వంతెన పనులు ప్రారంభించారని తాము ఎంతో రుణపడి ఉంటామని గ్రామస్తులు చెబుతున్నారు.

# క్రిప్టో కరెన్సీ మల్టీ లెవెల్ మార్కెటింగ్‌లో నిమగ్నమై విధులను నిర్లక్ష్యం చేస్తున్న ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలి

**జిల్లా అదనపు కలెక్టర్ విజ్ఞప్తి**

జగిత్యాల: క్రిప్టో కరెన్సీ మల్టీ లెవెల్ మార్కెటింగ్‌లో నిమగ్నమై విధులను నిర్లక్ష్యం చేస్తున్న ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలి ఎబివిపి జిల్లా కన్వీనర్ మాడవేణి సునీల్ కోరారు. ఈ సందర్భంగా మాడవేణి సునీల్ మాట్లాడుతూ క్రిప్టో కరెన్సీ మల్టీ లెవెల్ మార్కెటింగ్‌లో భాగస్వాములై విధులను నిర్లక్ష్యం చేస్తున్న ఉపాధ్యాయులపై కఠిన చర్యలు తీసుకోవాలని పేద, మధ్యతరగతి విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడే ఆ ఉపాధ్యాయుల వైఖరి దారుణమని ఆయన అన్నారు. విద్యాబుద్ధి నేర్పాల్సిన ఉపాధ్యాయులు, అధిక సంపాదన కోసం విధులను మర్చిపోయి ఈ అక్రమ వ్యాపారంలో నిమగ్నమవడం శోచనీయమని తెలిపారు. ఎన్నికల విధులను కూడా నిర్వహించకుండా, స్వాతంత్ర్య దినోత్సవం రోజున కూడా జాతీయ పతాకాన్ని ఎగరవేయకుండా విదేశీ యాత్రలు చేస్తున్న ఉపాధ్యాయులపై విద్యాశాఖాధికారి ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం బాధాకరమని ఆయన అన్నారు. ఈ వ్యాపారంలో విదేశాలకు వెళ్తున్న ఉద్యోగ, ఉపాధ్యాయులకు వేతనాలు ఇవ్వడం కూడా చట్టరీత్యా నేరమేనని అన్నారు. ఈ వ్యవహారంతో సంబంధం ఉన్న ప్రతీ ఉన్నతాధికారిని విచారించాలని, ముఖ్యంగా విదేశీ యాత్రలకు అనుమతులు ఇచ్చిన సంబంధిత ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాధికారులు, విద్యాశాఖాధికారిని విచారణ చేపడితే మరిన్ని వివరాలు తెలుస్తాయి అన్నారు. పేద విద్యార్థులుండే వసతి గృహాల్లో మంచి భోజనం, వసతి, మౌళిక సదుపాయాలు అందించాల్సిన వసతి గృహ అధికారులు కూడా ఈ అక్రమ వ్యాపారంలో పడి వసతి గృహాలను పట్టించుకోకపోవడంతో విద్యార్థులు ఇబ్బందుల పాలవుతున్నారని

పేద పిల్లలు బడుల్లోకి భవిష్యత్తు పై ఎంతో ఆశతో వస్తుంటే మాస్టార్లు ఎప్పటికీ మా గుండెల్లో నిలిచిపోయే స్టార్లు అనుకోవాల్సింది పోయి, క్రిప్టో మల్టీ లెవెల్ మార్కెటింగ్ స్టార్లు గా మారడం సిగ్గుచేటు వెంటనే విచారణ చేపట్టి బాధ్యులందరిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ జోనల్ ఇంచార్జ్ రాపాక నిఖిల్ , జస్వంత్, రోషన్ అభిషేక్ తదితరులు పాల్గొన్నారు.

# సుడిగాలే కారణమని ప్రాథమిక నివేదిక

**తాడ్వాయి ఫారెస్ట్ సంగతి**

వరంగల్: ములుగు జిల్లాలో టోర్నడో తరహా గాలులు బీభత్సం సృష్టించాయి. దీంతో ఏటూరు నాగారం మండలం కొండాయి నుంచి మేడారం మీదుగా తాడ్వాయి మండలం గోనెపల్లి వరకు 50వేల చెట్లు నేలకూలాయి. ఈ విషయం తెలుసుకున్న వెంటనే అటవీశాఖ అధికారులు అడవిలో సర్వే చేపట్టారు.ములుగు ఫారెస్ట్‌పై టోర్నడోలు విరుచుకుపడ్డాయి. తాడ్వాయి మండలం మేడారం అడవుల్లో దాదాపు 50 వేల చెట్లు నేలకొరిగాయి. సుడిగాలి బీభత్సానికి మహా వృక్షాలు సైతం నేల కూలాయి.సుమారు 200 హెక్టార్లలో ఈ అడవులు విస్తరించాయి.ఆ దృశ్యాలు చూసి అధికారులే షాకయ్యారు. నార్మల్ గాలులకు ఈ చెట్లు నేలకొరగవని, బలమైన సుడిగాలులు మాత్రమే వీటిని కూల్చితాయన్నది అధికారుల మాట.అక్కడి పరిస్థితి గమనించిన అధికారులు గంటకు 150 నుంచి 200 కిలోమీటర్ల వేగంగా గాలులు వీచినట్టు భావిస్తున్నారు. ఒకేసారి భారీ స్థాయిలో దాదాపు 50 వేల చెట్లు కూలిపోవడంపై దర్యాప్తు చేస్తున్నట్లు అధికారులు వెల్లడించారు.

ఈ ఘటనపై డీఎఫ్ఓ రాహుల్ జాదేవ్ ఆధ్వర్యంలో టీమ్.. ఉపగ్రహ డేటా, భారత వాతావరణ, నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ అధికారులతో పరిశీలన చేస్తున్నారు.ములుగులో వేలాది చెట్లు నెలకొరగడంపై మంత్రి సీతక్క ఆరా తీశారు. సచివాలయం నుంచి అధికారులతో మాట్లాడారు. రెండు రోజుల కిందట ఆ ప్రాంతాన్ని సందర్శించారు మంత్రి సీతక్క. ఈ ఘటన సెప్టెంబర్ ఒకటిన జరిగినట్టు సమాచారం. వేలాది చెట్లు నెలకూలడం పట్ల విస్మయం వ్యక్తం చేసిన ఆమె,ఈ స్థాయిలో అటవీ సంపద విధ్వంసం జరగడం ఎప్పుడూ లేదన్నారు. వందల ఎకరాల్లో నష్టం వాటిల్లిందన్న మంత్రి, విచారణకు ఆదేశించినట్టు తెలిపారు.డ్రోన్ కెమెరాల సహాయంతో నష్టాన్ని అంచనా వేస్తున్నట్లు మంత్రి తెలిపారు. సుడిగాలి గ్రామాల్లో సంభవించి ఉంటే పెను విధ్వంసం జరిగేదని,సమక్క సారలమ్మ తల్లుల వల్ల ఊర్ల మీదకు రాలేదన్నారు. చెట్లు నెలకూలడంపై కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్ ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. అటవీ ప్రాంతంలో చెట్లను పెంచేలా ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని తెలిపారు.

# తల్లిపాలతోనే బిడ్డకు సంపూర్ణ ఆరోగ్యం

**పోషణ మాసం సందర్భంగా గృహ సందర్శనలు**

**జగిత్యాల సిడిపిఓ మమత**

జగిత్యాల: తల్లిపాల ద్వారానే బిడ్డకు సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని జగిత్యాల సిడిపిఓ మమత అన్నారు. పోషణ మాసం సందర్భంగా జగిత్యాల పట్టణంలోని గాంధీనగర్ అర్బన్ హెల్త్ సెంటర్, గాంధీనగర్, అమీనాబాద్ అంగన్వాడి కేంద్రాల పరిధిలో సిడిపిఓ మమత ఆధ్వర్యంలో గురువారం గృహ సందర్శనలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్యామ్ మరియు మ్యామ్ (తక్కువ బరువు) గర్భవతులు, బాలింతలు,పిల్లల ఇంటింటికి వెళ్లి గర్భవతులు తీసుకోవలసిన ఆహారము, ఆరోగ్యము, ముర్రు పాల ప్రాముఖ్యత, ప్రభుత్వ హాస్పిటల్ లో డెలివరీ, ప్రతి రోజు ఆహారంలో తీసుకోవాల్సిన ఆకుకూరలు, కూరగాయల గురించి సిడిపిఓ వివరించారు. బాలింతలు తమ బిడ్డకు ఆరు నెలలు వచ్చేవరకు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని, తల్లి తన ఆహారంలో రోజు పప్పు దినుసులు, ఆకుకూరలు, కూరగాయలు, పాలు, గుడ్లు తప్పనిసరిగా ఉండేలా చూసుకోవాలని వివరించారు. తల్లి పాలు ఇవ్వడం వలన తల్లికి బిడ్డకు అనుబంధం ఏర్పడుతుందని, పిల్లలు ఎటువంటి రోగాల బారిన పడకుండా ఇమ్యూనిటీ పవర్ ఎక్కువగా ఉంటుందని, తల్లికి వచ్చే రొమ్ము క్యాన్సర్ నుండి నివారించ వచ్చని తెలిపారు.అదేవిదంగా బిడ్డకు బిడ్డకు ఎడం ఏర్పడుతుందని, తల్లిపాలలో నీటి శాతం ఎక్కువగా ఉన్నందున ఆరు నెలల వరకు బిడ్డకు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని సూచించారు. శ్యామ్ మామ్ పిల్లల ఇండ్లను సందర్శించి వారికి బిడ్డ యొక్క పెరుగుదల గ్రోత్ కార్డ్స్ ద్వారా వివరించారు. అంగన్వాడి కేంద్రాల్లో అందించే బాలామృతం ప్లస్సు తప్పనిసరిగా పిల్లలకు తినిపించడంతోపాటు ఇంటిలోని ఆహారం కూడా ఇవ్వాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం రాధ, ఆశా వర్కర్ సునీత, అంగన్వాడీ టీచర్స్ జ్యోతి, హరిప్రియ, గర్భవతులు బాలింతలు,కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# తెలంగాణలో రాబోయే ఐదురోజుల పాటు భారీ వర్షాలు

**ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ**

హైదరాబాద్: తెలంగాణలో రాబోయే ఐదురోజుల పాటు భారీ వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. నిన్నటి ఉపరితల ఆవర్తనం ప్రభావంతో ఇవాళ వాయువ్య బంగాళాఖాతం, ఉత్తరాంధ్ర ? దక్షిణ ఒడిశా తీర ప్రాంతాల్లో అల్పపీడనం ఏర్పడిందని అమరావతి వాతావరణ కేంద్రం పేర్కొంది. దానికి అనుబంధంగా ఉపరితల ఆవర్తనం సగటు సముద్రమట్టానికి 7.6 కిలోమీటర్ల ఎత్తులో ఉందని.. ఎత్తుకు వెళ్లే కొలది నైరుతిదిశగా వంగి ఉందని.. రాబోయే రెండురోజుల్లో ఉత్తర దిశగా వైపు కదులుతుందని తెలిపింది. ఇక రుతుపవన ద్రోణి సూరత్‌గఢ్, రోహ్‌తక్, ఒరై, మండ్లా మీదుగా వాయువ్య బంగాళాఖాతం, ఉత్తరాంధ్ర-దక్షిణ ఒడిశా తీరంలోని అల్పపీడన కేంద్రం నుంచి ప్రయాణిస్తూ ఆగ్నేయ దిశగా తూర్పు మధ్య బంగాళాఖాతం వరకు విస్తరించి ఉందని తెలిపింది. తెలంగాణలో గురువారం నుంచి ఈ నెల 9 వరకు భారీ వర్షాలు కొనసాగుతాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది.ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. గురువారం ఆసిఫాబాద్, మంచిర్యాల, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని తెలిపింది. శుక్రవారం ఆదిలాబాద్, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, వరంగల్, హన్మకొండ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే ఛాన్స్ ఉందని చెప్పింది. ఆసిఫాబాద్, నిర్మల్,నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, హైదరాబాద్, భువనగిరి, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని చెప్పింది. అలాగే, ఈ నెల 9 వరకు పలు జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు పడుతాయని హెచ్చరించింది.

# వరద బాధితులకు వైద్య సేవలు

ఖమ్మం: హెటిరో సంస్థల, సింధు హాస్పిటల్స్ చైర్మన్ రాజ్యసభ సభ్యులు బండి పార్థసారధి రెడ్డి ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లాలో వరద బాధితులకు సింధు హాస్పిటల్స్ బృందాలతో మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేసి వైద్య సేవలను ప్రారంభించారు.వరద బాధితుల సహాయార్థం ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ కి కోటి రూపాయల చెక్కును పార్థసారధి రెడ్డి అందించారు.ఉభయ తెలుగు రాష్ట్రాలలో వరద బాధితుల సహాయార్థం రాష్ట్రానికి కోటి రూపాయలు చొప్పున విరాళంగా పార్థసారధి రెడ్డి తెలియజేశారు.ఈ సందర్భంగా..పార్థసారధి రెడ్డి మాట్లాడుతూ..ఖమ్మం జిల్లాలో ప్రకృతి విలయంతో పేద ప్రజలు నిరాశ్రులయ్యారన్నారు.ఈ ప్రాంత వాసిగా నా వంతుగా సహాయం అందించడం నా బాధ్యతగా భావించనన్నారు.మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య మాట్లాడుతు..ఖమ్మం జిల్లా వాసులకు, మన జిల్లాకు ఏ విపత్తు, ఏ ఆపద సంభవించిన నేను ఉన్నానంటూ పార్థసారధి రెడ్డి ఆపన్న హస్తం అందిస్తున్నారాన్నారు. గతంలో కూడా ఖమ్మం జిల్లాకు వరదలు సంభవించినప్పుడు అప్పటి కలెక్టర్ కి కోటి రూపాయలు విరాళం ఇచ్చిన సంగతి అట్లాగే భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ప్రాంతాలలో వరదలు సంభవించినప్పుడు అక్కడ కలెక్టర్ కి కూడా రూ. కోటి రూపాయలు విరాళం అందజేయడం జరిగిందన్నారు.

ప్రస్తుతం కూడా గత కొద్ది రోజులలో ఖమ్మం మరియు పాలేరు ప్రాంతాలను అతలాకుతలం చేసిన తుఫాను ప్రాంతవాసుల సహాయార్థం ఈరోజు ఒక కోటి రూపాయలు విరాళం కలెక్టర్ సంతోషంగా ఉందన్నారు.అలాగే వారు, వారి కుమార్తె జ్ఞాపకార్థం అంతర్జాతీయ ప్రమాణాలతో అత్యాధునికంగా హైదరాబాదులో నిర్మించిన సింధు హాస్పిటల్ వైద్య బృందాలను, మందులను కలెక్టర్ కి అందుబాటులో ఉంచి వరద ప్రాంతాల్లో వచ్చే వ్యాధులను అరికట్టే విధంగా కూడా వారి వంతు సహాయ సహకారాలు అందించడం జరుగుతుందన్నారు. తెలంగాణ ఆంధ్ర రాష్ట్రాలకు ప్రతి రాష్ట్రానికి కోటి రూపాయలు చొప్పున రెండు కోట్ల రూపాయలను విరాళంగా అందజేస్తున్నట్లు తెలిపారు.

# విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం....

**- మహిళా డిగ్రీ కళాశాల ఏర్పాటుకు కృషి ఉపాధ్యాయుల కృషి ఫలితంగానే మెరుగైన ఫలితాలు**

**- విద్యాలయాల్లో మౌలిక వసతుల కల్పన**

**- ఉత్తమ సేవలు అందించిన 42 మంది ఉపాధ్యాయులకు సన్మానం**

**- పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు.**



పెద్దపల్లి: విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు.గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జాతీయ ఉపాధ్యాయుల దినోత్సవం పురస్కరించుకొని ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ , జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష , స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె అరుణ శ్రీ , అదనపు కలెక్టర్ రెవెన్యూ జి శ్యాంప్రసాద్ లాల్ లతో కలిసి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలవేసి జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమం ప్రారంభించారు.ఈ సందర్భంగా కార్యక్రమం ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు మాట్లాడుతూ తాను ఇంతగా ఎదగడానికి గురువులు నేర్పిన విద్యాబుద్ధుల కారణమని వారికి ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని అన్నారు.ఉపాధ్యాయ వృత్తి నుంచి రాష్ట్రపతి హోదా వరకు ఎదిగిన సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినం పురస్కరించుకొని ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించుకుంటున్నామని, మారుమూల ప్రాంతాల్లో విద్యార్థు తీర్చిదిద్దిన ఉపాధ్యాయులను గుర్తించి వారిని సన్మానించడం తన అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. ఉపాధ్యాయ అవార్డు వచ్చిన ఉపాధ్యాయు లను ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్లాలని అన్నారు. ఉపాధ్యాయులు ఈ పాఠశాల నాది ఈ విద్యార్థులు నా వారు అన్న భావనతో పనిచేసినప్పు డు విద్యార్థుల భవిష్యత్తు మెరుగుపడుతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు 12 వందల కోట్ల రూపాయలు వెచ్చిచ్చిందని అన్నారు. ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నందున బాధ్యతాయుతంగా పనిచే యాలని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య మెరుగుపరి చే విధంగా చర్యలు చేపట్టాలని పాఠశాలలో ఎలాంటి అవసరాలు ఉన్న ప్రభుత్వ దృష్టికి తీసుకురావాలని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని అన్నారు.సింగరేణి ద్వారా జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు వచ్చే విద్యా సంవత్సరానికి నోట్ బుక్స్ అందించడం జరుగుతుందని అన్నారు. మహిళ ప్రభుత్వ జూనియర్ కళాశాలను రెండు కోట్ల రూపాయలతో మరమ్మత్తులు చేయడం జరుగుతుందని అదేవిధంగా జిల్లా కేంద్రంలో మహిళా డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయడానికి ప్రయత్నం చేస్తున్నామని పెద్దపెల్లి ఎమ్మెల్యే తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు తీసుకుంటున్న ఉపాధ్యాయు లకు మరియు జిల్లాలో పనిచే స్తున్న ఉపాధ్యాయుల అందరికి ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా అభినందించారు, మన జిల్లాలో ఉపాధ్యాయులు చాలా బాగా పనిచేస్తున్నారని అదేవిధంగా మునుముందు కూడా ఇలానే పనిచేయాలని కోరారు జిల్లా యంత్రాంగం ద్వారా పాఠశాలకు కావలసిన మౌలిక వసతులు కల్పించగలము కానీ విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడం ఉపాధ్యాయుల చేతుల్లోనే ఉందని ప్రతి విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధ వయస్సు వారి విద్యా సామర్థ్యాలు మెరుగుపరి చేందుకు ఉపాధ్యాయులు కృషి చేస్తున్న తీరు ప్రశంసనీయమని అన్నారు.ఉపాధ్యాయులు తమ వృత్తిలో రాణించాలంటే వృత్తిపట్ల శ్రద్ధ విద్యార్థులకు సులువుగా వేసే విధంగా విద్యాబోధన చేయాలని,విద్యార్థులకు చిన్న వయసు నుంచి మంచి అలవాట్లు నేర్పించాలని, నూతన విధానంలో విద్యాబోధన చేయాలని, చదువుతోపాటు క్రీడల్లో సైతం విద్యార్థులు పాల్గొనే దిశగా ఉపాధ్యాయులు ప్రోత్సహించాలని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ అన్నారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబరిచిన 42 మంది ఉపాధ్యాయులకు ముఖ్య అతిథులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డి . సి.ఇ.బి కార్యదర్శి వి. హనుమంతు ఎ.సి.జి.ఇ ఎం. రామ్ రెడ్డి సమగ్ర శిక్ష సమన్వయకర్త పి. ఎం. షేక్, ఉపాధ్యాయ సంఘం నాయకులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు మట్టి గణపతులను పూజించండి

**బతికేపల్లిలో మట్టి గణపతుల పంపిణీ**

**మహిళా కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి శోభారాణి**

జగిత్యాల: పర్యావరణానికి పరిరక్షణకు మట్టి గణపతి విగ్రహాలను ఏర్పాటు చేసుకుని పూజించాలని మాజీ సర్పంచ్, మహిళా కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి తాటిపర్తి శోభారాణి సూచించారు.జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలం బతికేపల్లిలో గురువారం మాజీ సర్పంచ్ తాటిపర్తి శోభారాణి -కరుణాకర్ రెడ్డిల కూతురుడాక్టర్. చేతన -విజయానంద రెడ్డిల సహకారంతో మట్టితో తయారుచేసిన వినాయక విగ్రహాలను శోభారాణి ప్రజలకు అందజేశారు.ఈ సందర్భంగా శోభారాణి మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడుకునే బాధ్యత మన అందరిపై ఉందన్నారు. రకరకాల రసాయనాలతో తయారు చేసే విగ్రహాలు నీటిలో కరగడానికి చాలా సంవత్సరాలు పడుతుందని దాంతో పాటు నీరు కలుషితం అవుతుందన్నారు. కలుషితమైన నీరు తాగిన పశువులకు వివిధ రకాల వ్యాధులు సోకే అవకాశం ఉంటుందనీ తెలిపారు.చెరువు మట్టితో తయారు చేసే విగ్రహాలు నీటిలో తొందరగా కరగడంతో పాటు రైతులకు మేలు చేకూరి పర్యావరణానికి నష్టం జరగదని శోభారాణి పేర్కొన్నారు. వినాయక మండపాల్లో, ఇళ్లల్లో భక్తులు మట్టి విగ్రహాలను నెలకొల్పుకుని భక్తి శ్రద్ధలతో పూజించి స్వామి కృపకు పాత్రులు కాగలరని శోభారాణి కోరారు. రాష్ట్ర, జిల్లా ప్రజలకు శోభారాణి వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మాజి ఎంపిటిసి ఎలగొండ కృష్ణహరి తదితరులు. పాల్గొన్నారు.

# రోజుకో అత్యాచారం, గంటకో అఘాయిత్యం.. ఇదేనా మార్పు ?

**మహిళా భద్రతకు అభయమివ్వని హస్తానికి అధికారమెందుకు**


**మంత్రి సీతక్క ను అడ్డగించి నిలదీసిన మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు డాక్టర్ శిల్పారెడ్డి**

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రంలో ఆసిఫాబాద్ జిల్లాకి సంబంధించిన ఆదివాసీ ఆడబిడ్డపై ఆగష్టు 31 న జరిగినట్వంటి అత్యాచారం మరియు హత్య యత్నం ను ఉద్దేశించి ఈరోజు రాష్ట్ర వ్యాప్తంగా మహిళలు ధర్నాలు చేపట్టాలని తెలంగాణ రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు డాక్టర్ శిల్పారెడ్డి పిలుపునిచ్చారు.

దానిలో భాగంగా ఈరోజు గాంధీ హాస్పిటల్ లో ఉన్న బాధిత మహిళను పరామర్శించడానికి వెళ్లిన శిల్పారెడ్డి బాధిత కుటుంబంతో మాట్లాడి వారికి అండగా ఉంటామని భరోసనిచ్చారు . మహిళ పై జరిగింది హత్యాచారమే అని కుటుంబ సభ్యులు మీడియా సాక్షిగా చెప్పినా మంత్రి సీతక్క ఈ కేసుని పక్కతోవ పట్టించే తీరును నిరసిస్తూ మహిళకి న్యాయం జరగాలని గాంధి హాస్పిటల్ ముందు బైటాయించిన శిల్పారెడ్డి గారు బాధిత మహిళా కుటుంబానికి జరిగిన అన్యాయం ని పక్కతొవ్వ పట్టించడానికి వచ్చిన మంత్రి సీతక్క ని నీలదీసి ఈ సంఘటనను అత్యాచారం మరియు హత్య యత్నం గానే చూడాలని కమ్యూనల్ ఇష్యూ గా చిత్రికరించవద్దని సూటిగా మంత్రిని హెచ్చరించారు. వెంటనే నిందితుడికి ఎస్సీ,ఎస్టీ ం అట్రాసిటీ, అత్యాచార మరియు హత్యయత్నం కేసులు పెట్టి ఉరిశిక్ష విధించి బాధిత మహిళకి న్యాయం చేకూర్చాలని లేనియెడల రాష్ట్ర మహిళా మోర్చా తరుపున ముందు ముందు చెప్పట్టపోయే కార్యక్రమాలు తీవ్రంగా ఉంటాయని శిల్పారెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# యుద్ధప్రాతిపదికన పనులు చేయాలి

**- చెరువు కట్టలు,కాల్వల మరమ్మతులకు వారంలోగా టెండర్లు :మంత్రి ఉత్తమ్**



హైదరాబాద్: భారీ వర్షాలకు తెగిపోయిన చెరువు కట్టలు, కాల్వల మరమ్మతులకు వారం రోజుల్లో టెండర్లు పిలవాలని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. వర్షాలతో తలెత్తిన పరిస్థితులు, తీసుకోవాల్సిన చర్యలు, వర్ష సూచన నేపథ్యం లో ముందు జాగ్రత్తలపై మంత్రి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. వెంటనే పాలనాపరమైన అనుమతులు తీసుకుని శుక్రవారం ఉదయానికి ఆన్‌లైన్‌లో టెండర్లు అప్‌లోడ్ చేయాలని అధికారులను ఆదేశించారు. 'క్షేత్రస్థాయిలో నేను స్వయంగా పర్యటించినప్పుడు రెగ్యులేటర్లు, షట్టర్లు పని చేస్తున్నాయా? లేదా? అని అధికారులు పరిశీలిస్తున్నట్టు కనిపించలేదు. నిరంతర పర్యవేక్షణ లేకపోతే విపత్తులు సంభవించినప్పుడు దుష్పరిణామాలు చోటుచేసుకుంటాయి. ఒక దగ్గర రెగ్యులేటర్ జామ్ అయ్యింది. మరోచోట షట్టర్ ఎత్తుతుంటే తెగిపోయింది. ఈ తరహా ఘటనలు పునరావృతమైతే ఉపేక్షించం. మరోమారు అలాంటి ఘటనలు జరగకుండా చీఫ్ ఇంజినీర్లే బాధ్యత వహించాల్సి ఉంటుం దని' మంత్రి స్పష్టం చేశారు. వరదల్లో అప్రమత్తంగా ఉన్న అధికారులను అభినందించారు. వీడియోకాన్ఫరెన్స్‌లో నీటిపారుదల శాఖ ముఖ్యకార్యదర్శి రాహుల్ బొజ్జా, ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పాటిల్, ఈఎన్సీలు జి అనిల్‌కుమార్, నాగేందర్‌రావు, హరిరాం, శంకర్, సలహాదారు ఆదిత్యనాథ్ దాస్, డిప్యూటీ ఈఎన్సీ కె.శ్రీనివాస్ పాల్గొన్నారు.

